Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
రాయలసీమ జిల్లాలు
గురువారం | 27 జూన్ 2024 | పేజీలు 8

# గంజాయి విక్రయాలు, అక్రమ రవాణాపై ఉక్కుపాదం

## -జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్



**కడప బ్యూరో సూర్య వాస్తవం:** జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలపై కొరడా ఝుళిపించేందుకు వందరోజుల కార్యాచరణ ప్రణాళికతో పోలీస్ శాఖ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో గంజాయి కేసుల్లో ఉన్నవారిని మళ్ళీ నేరాలకు పాల్పడకుండా పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పదే పదే గంజాయి నేరాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లు తెరవడంతో పాటు పి.డి యాక్ట్ ప్రయోగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నాకాబందీ నిర్వహించి అనుమానితుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల ద్వారా కలిగే అనర్ధాలపై కళాశాలలు, విద్యాసంస్థల్లో అవగాహనా సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు గంజాయికి సంబంధించిన సమాచారాన్ని 14500 టోల్ ఫ్రీ నెంబర్కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.



# ఐదేళ్ల వైసీపీ పాలనలో మీరుపడ్డ కష్టాలన్నీ నాకు గుర్తున్నాయి...

- -మీ ఆత్మస్థైర్యం ముందు నాటి ప్రభుత్వ కుట్రలు పని చేయలేదు
- -పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులిచ్చే బాధ్యత నాది
- -కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

వివరాలు 2లో



వివరాలు 2లో

# జిల్లాను హరిత అనంతగా తీర్చిదిద్దాలి

- - కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి
- -నగరంలో మొక్కల పెంపకాన్ని విజయవంతం చేయాలి
- - అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- - జూనియర్ కళాశాలలో చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అనంతపురం ఎమ్మెల్యే

# జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

## -డిఆర్వో గంగాధర్ గౌడ్

**కడప సూర్య వాస్తవం:** వైయస్సార్ కడప జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దండమే లక్ష్యమని డిఆర్వో గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో జిల్లా



వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో లెప్రసీ కేసెస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్సిడిసి)పై డి ఆర్వో గంగాధర్ గౌడ్ అధ్యక్షతన జిల్లా సమన్వయ కుష్టి వ్యాధి కమిటీ సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్వో గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ కుష్టు వ్యాధి గుర్తింపు అవగాహన కార్యక్రమాన్ని (లెప్రసీ కేసెస్ డిటెక్షన్ క్యాంపెయిన్) జిల్లాలో వచ్చే నెల జులై 18వ తేదీ నుండి ఆగస్టు 2వ తేదీ వరకు మొత్తం 15 రోజులు నిర్వహించ నున్నామని తెలిపారు. ఈ కుష్టు వ్యాధి గుర్తింపు కార్యక్రమం ద్వారా ఆశా,వాలంటీర్,సచివాలయ ఏ.ఎన్.ఎం లు ఇంటింటికీ వెళ్లి (డోర్ టు డోర్) సందర్శించి గృహములో ఉన్న ప్రతి ఒక్కరిని పరీక్షించి ఎవరికైనా శరీరంపై రంగు మారిన మచ్చలు, చర్మంపై స్పర్శలేని మచ్చలు, చెవులపై వీపుపై ఎదపై నొప్పిలేని బుడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, ముక్కు దిబ్బడ ముక్కులో నుండి రక్తంకారడం, తెలియకుండానే చేతులు కాళ్లలో బొబ్బలు రావడం,

మిగతా 2లో

# ప్రతిపక్ష హోదా అడగడానికి జగన్‌కు సిగ్గుండాలి

## - మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా...

**కడప సూర్య వాస్తవం:** కడప ఏనాడైనా ప్రజాస్వామ్యం పట్ల గౌరవం వున్న వ్యక్తి అయితే స్పీకర్ కు లేఖ రాసేవాడు కాదని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని ఉద్దేశించి కడప మాజీ డిప్యూటీ మేయర్ అన్నారు. విలేఖరులతో మాట్లాడుతూ అవినీతి ఊబీలో కూరుకుపోయి, అధికార మదంతో అరాచకాలను ప్రోత్సాహించి రాక్షసపాలన చేసినవ్యక్తి ఈరోజు ప్రతిపక్ష హోదా ఇమ్మని లేఖ రాయడానికి సిగ్గుండాలని అరిఫుల్లా ఎద్దేవా చేసాడు. ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం, సభ సంప్రదాయాల పట్ల నిబద్దత వున్న వాడైతే స్పీకర్ ఎన్నిక రోజు సంప్రదాయం ప్రకారం స్పీకర్‌గా ఎన్నికైన వ్యక్తిని సభాపతి స్థానంలో కూర్చోబెట్టవలసి వస్తుందని సభకే రాని వ్యక్తివినువ్వు స్పీకర్‌కు లేఖ రాయడం ఔచిత్యం కాదు. ఇప్పటికైనా బుద్ది తెచ్చుకొని అక్రమ సంపాదనను రాష్ట్రాభివృద్ధి కొరకు ఖర్చు చేస్తే నిన్ను రాష్ట్ర ప్రజలు క్షమిస్తారని అరిఫుల్లా హితావు పలికారు.



## డ్రైనేజీలలో పూడికతీత



చెన్నూరు, సూర్య వాస్తవం: చెన్నూరు పంచాయతీ పరిధిలోని అరుంధతి నగర్, కొత్త గాంధీనగర్, బెస్త కాలనీ, సరస్వతీ నగర్, లక్ష్మీ నగర్ లలో గల డ్రైనేజీలలో, ప్లాస్టిక్ వ్యర్థాలతో, అలాగే మట్టితో పూడుకుపోయి వర్షపు నీరు వెళ్లకపోవడంతో స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు బుధవారం పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఆయా కాలనీలలో పర్యటించి డ్రైనేజీలను పరిశీలించడమే కాకుండా , వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బందితో డ్రైనేజీలను డ్రైనేజీల ఉన్న పూడికను తీయించడం జరిగింది, అలాగే వర్షాకాలం సుదృష్టిలో పెట్టుకొని ఎక్కడ కూడా ప్రజలకు అనారోగ్యం ప్రబలకుండా డ్రైనేజీలలో బయోటిక్ ద్రావణాన్ని పిచికారి చేయడం జరుగుతుందని ఆయన స్థానిక ప్రజలకు తెలియజేశారు, ప్రతిరోజు పంచాయతీలోని ఆయా వార్డులలో ఇండ్లలో ఉంటే ఇండ్లలో ఉండే చెత్తాచెదారం తీసుకెళ్లడానికి ట్రాక్టర్ వస్తుందని, గ్రామస్తులు తమకిచ్చిన తడి చెత్త ,పొడి చెత్త బుట్టలలో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వేయాలని వేయాలని ఆయన తెలియజేశారు, అదేవిధంగా ఎక్కడైనా ఏవైనా పారిశుధ్యంకు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలియజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న సినీ నటి శ్రీలీల



తిరుమల సూర్య వాస్తవం: తిరుమల శ్రీవారిని నటి శ్రీలీల దర్శించుకున్నా. మంగళవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. శ్రీలీలకు స్వాగతం పలికిన టీటీడీ అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు అమెకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## హత్యకేసులో నలుగురి అరెస్టు

చంద్రగిరి సూర్య వాస్తవం: చంద్రగిరి మండలం ముంగిలిపట్టు గ్రామానికి చెందిన ప్రసాద్ ఈనెల 14న ఆటోనగర్ చైతన్యపురం వద్ద హత్యకు గురయ్యారు. మద్యం మత్తులో ప్రసాద్ ను గొంతుకోసి హతమార్చిన ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. మరో నిందితుడైన మైనర్ను జువైనల్ హోమకు తరలించినట్లు అలిపిరి సీఐ రామారావు పేర్కొన్నారు.

## ఎన్నికల నిధులు అవకతవకలపై విచారణ జరపాలి

### -ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి

పోరుమామిల్ల సూర్య వాస్తవం: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహణ నిమిత్తం బద్వేలు నియోజకవర్గానికి కేటాయించిన ఎన్నికల నిధుల వినియోగంలో జరిగిన అవకతవకలు,ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని ఎస్టీయు రాష్ట్ర అదనపుప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం సాయంత్రం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు నిర్వహించిన సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ,ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల సిబ్బందికి తాగునీరు, భోజన వసతి,రవాణాసౌకర్యాలు,కనీస వసతులు కల్పించవలసి ఉండగా కానీ బద్వేలు నియోజకవర్గ ఫెలిసిటేషన్ కేంద్రంలో మాత్రం నిబంధనలకు నీళ్లు వదిలి సరియైన సౌకర్యాలు కల్పించకుండా, ఎన్నికల సిబ్బందిని నానాయాతనలు పడేలా చేశారన్నారు. రిజర్వుల్లో ఉన్న వంద మందికి పైగా మహిళా టీచర్లను గురించి పట్టించుకోకుండా,వారికి ఎటువంటి రెమ్యునరేషన్ కానీ,భోజనవసతి కానీ కల్పించకుండా వదిలేస్తే,రాత్రి వేళల్లో వారు పడిన కష్టాలు అన్నీఇన్నీ కావన్నారు. కనీసం రిజర్వులో ఉన్నవారికి డ్యూటీ సర్టిఫికెట్ కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి ప్రజాధనాన్ని కాపాడటంతో పాటు, రిజర్వు సిబ్బందికి రెమ్యునరేషన్ చెల్లించడంతో పాటు,డ్యూటీ సర్టిఫికెట్లు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్రకౌన్సిలర్లు సుబ్రమణ్యం, చంద్రహాసరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు,వాకా చంద్రశేఖర్, సుబ్బారెడ్డి, జనార్ధన్ శెట్టి, జిల్లా నాయకులు శ్రీనివాసులు, గురయ్య,కస్తూరి శ్రీనివాసులు, మండల నాయకులు రవీంద్రబాబు, పుల్లయ్య,వెంకటరెడ్డి,జయరామిరెడ్డి పాల్గొన్నారు.




## జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

(మొదటి పేజీ తరువాయి)చేతి వేళ్ళు కాలు వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు ఉంటే వాటిని కుష్టి వ్యాధి అనుమానిత లక్షణంగా గుర్తించి వారి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు రిఫర్ చేస్తామన్నారు.ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారులు వారిని పరీక్షించి ఎవరికైనా వ్యాధి నిర్ధారణ అయితే వారికి ఉచిత ఎండిటి మందులు ఆరు నెలలు లేదా సంవత్సర కాలము చికిత్స ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం డబ్ల్యూ .హెచ్.ఓ. ప్రమాణాలను పాటిస్తూ అన్నిరకాల సౌకర్యాలు కల్పించిందని అందుకుతగ్గట్టు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిమగ్నం కావాలని అన్నారు. అంతకుముందు డిఆర్ఓ గంగాధర్ గౌడ్ లెప్రసీ క్యాంపెనింగ్ పోస్టర్ ను డిస్ట్రిక్ కోఆర్డినేటింగ్ కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ నాగరాజు,జిల్లా కుష్టు, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి (అడిషనల్ డీ.ఎం.హెచ్.ఓ)డాక్టర్ రవిబాబు,జిల్లా విద్యా అధికారి అనురాధ,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ శ్రీలక్ష్మి,జెడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి , సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతి, మెప్మా పిడి సురేష్,మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. చంద్ర శేఖర్, డి.పి.ఎం.ఓ డా.శశి భూషణ్ రెడ్డి, డి.ఐ.ఒ డా ఉమా మహేశ్వర్ కుమార్,జిల్లా ఫిజియో థెరపిస్ట్ డా వి.వి మనోహర్,ఆర్.బి.ఎస్.కే మనోరమ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను హరిత అనంతగా తీర్చిదిద్దాలి

**- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**
**-నగరంలో మొక్కల పెంపకాన్ని విజయవంతం చేయాలి**
**- అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**- జూనియర్ కళాశాలలో చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అనంతపురం ఎమ్మెల్యే**

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం): జిల్లాను హరిత అనంతగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఐ.ఏ.ఎస్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జూనియర్ కళాశాలలో చెట్లు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెలలో 100 కిలోమీటర్ల దూరంలో లక్ష మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. మొక్కల పెంపకం కార్యక్రమం ఈరోజు నుంచి మొదలు కావడం జరిగిందన్నారు. ముఖ్యంగా నగరంలో చెట్లు, మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రతి మైదానం, వీధుల్లో మొక్కల పెంపకం జరుగుతోందన్నారు. మొక్కల పెంపకం చేపట్టడంతో పాటు ఈ ఏడాది విశేషంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా దత్తత ఇవ్వడం జరుగుతోందని పేర్కొన్నారు. మొక్కలు నాటి వాటిని పోషిస్తామని ప్రతిజ్ఞ తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. నగరంలో నాటిన చెట్లను సంరక్షించేందుకు వార్డుల వారీగా బాధ్యత గల అధికారులను నియమించాలన్నారు. జూనియర్ కళాశాల ఆవరణ మొత్తం మొక్కలు పెంపకం చేపట్టాలని సూచించారు. ఙీఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ నగరంలో మొక్కల పెంపకాన్ని విజయవంతం చేయాలన్నారు. నగర ప్రజలంతా బాధ్యత తీసుకొని చెట్ల పెంపకం చేపట్టాలని సూచించారు. ఇంతకుముందు ఎన్నో చెట్లను కొట్టివేయడం జరిగిందని, వాటిని తిరిగి పెంచేందుకు నగర ప్రజలు ముందుకు రావాలని, విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ఆవరణలో టెబుబియా రోజియా,



స్పెథోడియా కంపాన్యులేటా చెట్లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే నాటారు. చెట్లను నాటి వాటిని ప్రిన్సిపాల్, లెక్చరర్లకు దత్తత ఇస్తూ సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా హరిత అనంత కోసం మనమందరం కలిసి పాటుపడదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, అడిషినల్ కమిషనర్ శ్రీహరిబాబు, హార్టికల్చర్ ఏడి లక్ష్మీప్రసన్న, డీవీఈవో వెంకటరమణ నాయక్, ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, లెక్చరర్లు నారాయణరెడ్డి, అక్బర్, లోకేష్, మధుసూదన్ రెడ్డి, నగేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల వైసీపీ పాలనలో మీరు పడ్డ కష్టాలన్నీ నాకు గుర్తున్నాయి

కుప్పం, సూర్య వాస్తవం: వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో కుప్పం నియోజకవర్గ కార్యకర్తలు, నేతలుపడ్డ కష్టాలన్నీ తనకు గుర్తున్నాయని, కష్టపడి పని చేసిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత తనదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కార్యకర్తలను నేతలను బలహీన పరచాలనుకున్న నాటి ప్రభుత్వ కుట్రలు నేతల, కార్యకర్తల ఆత్మస్థైర్యం ముందు పని చేయలేదన్నారు. కుప్పం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు బుధవారం సమావేశమయ్యారు. గత ఐదేళ్ల పనితీరును, ఎన్నికల్లో అవలంభించిన విధానాలపై చంద్రబాబు సమీక్షించారు. 2029 ఎన్నికలకు ఏ ప్రణాళికతో పనిచేయాలో నేతలు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం వారిని ఉద్దేశించి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ "8 సార్లు నేను కుప్పం నుండి ఎమ్మెల్యేగా గెలిచాను. గత ఐదేళ్లలో పాలనలో జరిగినంత హింస, దాడులు, దారుణాలు ఏనాడూ చూడలేదు. నన్ను నైతికంగా దెబ్బతీయాలని చూశారు. స్థానిక నేతలు, కార్యకర్తలపై దాడులు చేసి, ప్రలోభాలకు గురిచేసి నాయకత్వాన్ని దెబ్బతీయాలని చూశారు. అయినా వారి ఎత్తులు సాగలేదు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థులను కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదు. నేను



జిల్లా పర్యటనకు వస్తే జీవో-1 తెచ్చి రాకుండా అడ్డుకున్నారు.నిరసన తెలిపిన కార్యకర్తలపైనా అక్రమ కేసులు బనాయించారు. అక్రమంగా 10 మందిని అరెస్టు చేసి 30 రోజుల పాటు జైల్లో పెట్టారు. ఇలా ఒకటని కాదు...అన్ని విధాలుగా ప్రయత్నించి కుప్పంలో టీడీపీని దెబ్బకొట్టాలని చూశారు. వాటన్నింటిని తట్టుకుని మీరు పని చేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి నాటి ప్రభుత్వం రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు

**సామాన్య కార్యకర్తలను మంత్రులు, ఎంపీలను చేసిన చరిత్ర టీడీపీది**

"నాపై రెండు గురుతర బాధ్యతలున్నాయి. ఒకటి కుప్పంను దేశంలోనే నెంబర్ -1 నియోజకవర్గంగా అభివృద్ధి వైపు తీసుకెళ్లడం...రెండు కుప్పంలో పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి పదవులు ఇవ్వడం. మీరంతా ప్రజలతో మమేకమై బాగుండాలి...గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు మీరు కూడా చేయొద్దు. గత ప్రభుత్వానికి...మన ప్రభుత్వానికి మధ్య మార్పు ప్రజలకు కనిపించాలి. మనమంతా క్రమశిక్షణ, బాధ్యతతో ఉండాలి. బాగా పని చేస్తే ఏ స్థాయి నాయకుడు అయినా...వారి ఇంటికి వెళ్లి నేనే అభినందనలు తెలుపుతా. నా చుట్టూ తిరగకుండా పార్టీపై దృష్టి పెట్టాలి. సామాన్య కార్యకర్తలను ఎంపీలు, మంత్రులుగా చేసిన చరిత్ర మన టీడీపీకి ఉంది. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే పూచి నాది." అని సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

## హెూటళ్లలో అపరిశుభ్రతగా ఉంటే కఠిన చర్యలు - మున్సిపల్ కమిషనర్



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** హెూటళ్లలో అపరిశుభ్రతగా ఉంటే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని పలు హెూటళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రిజ్లో మాంసపు ఆహార పదార్థాలను నిల్వ ఉంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని మున్సిపల్ సిబ్బంది నిర్వీర్యం చేశారు. హెూటళ్లలో అపరిశుభ్రత గా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు సమస్యల పరిష్కారించాలని ఎమ్మెల్యే కు వినతి




**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు సమస్యల పరిష్కారించాలని ఎమ్మెల్యే వరదరాజురెడ్డికి ఆంధ్రప్రదేశ్ స్టాఫ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ వారు కోరారు. బుధవారం వారు ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలిచిన నంద్యాల వరదరాజులు రెడ్డిని శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. అనంతరం కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు సమస్యల పరిష్కారం కోరుతూ ఆయనకు వారి సమస్యలపై వినతి పత్రం అందించారు. స్పందించిన ఎమ్మెల్యే వరదరాజురెడ్డి ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి కాంటాక్ట్ స్టాఫ్ నర్సులు సమస్యలను వివరించి సమస్యల పరిష్కారం చేసేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు లక్ష్మి, సుధ, సువర్ణ, అరుణ, సుబ్బమ్మ, రమని, రాణి తదితరులు పాల్గొన్నారు.

## నోటీసులు ఇవ్వకుండానే 11 నివాసాలను కూల్చివేత



**రైల్వే కోడూరు/ఓబులవారిపల్లె (సూర్య వాస్తవం):**రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట యానాదులు నివసిస్తున్న 11 నివాసాలను నోటీసులు ఇవ్వకుండానే నివాసాలను కూల్చివేశారని మంగంపేట యానాదులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉదయం బుధవారం మంగంపేట గ్రామ పరిధిలోని యానాదులు నివసిస్తున్న నివాసాలను ఏపీ ఎంపీసీ సంస్థ నివాసాలపై పూర్తిస్థాయిలో కక్ష కట్టుకొని నిర్మాణాలను జెసిపి లతో కూల్చి వేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మా వద్ద సర్వే పట్టాలను పొంది ఉన్నామని యాజమాన్యం పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వకుండా జెసిపి యంత్రాలతో పూర్తి స్థాయిలో నేలమట్టం చేశారని వారు అన్నారు.గత వైసిపి ప్రభుత్వం ఉన్న సందర్భంలో ఎటువంటి హాని తలపెట్టని యాజమాన్యం ఏకపక్షంగా నిర్ణయాలను తీసుకొని యానాదుల నివసిస్తున్న ఇళ్లపై దురుద్దేశంతోనే కక్ష కట్టి కూల్చివేశారని దీనిపై సంబంధిత యాజమాన్యానికి జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని, రానున్న రోజుల్లో ప్రజాసంఘాలతో ధర్నాలు నిర్వహిస్తామని అన్నారు.

## సుగవాసిని కలిసిన రాయచోటి ఆర్టీసీ డిపో ఎన్ఎంయు నాయకులు

**అన్నమయ్య సూర్య వాస్తవం:** రాయచోటి డిపో ఎన్ఎంయు నాయకులు బుధవారం రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు ఎన్ ఏం యు గౌరవ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు గారిని మర్యాద పూర్వకంగా కలిసి గజమాల వేసి శాలువా కప్పి సత్కరించారు.



# ఆర్బీకే సిబ్బంది నియామకాల్లో గోల్ మాల్

### -నియామక దస్త్రం గల్లంతుపై విచారణ చేపట్టాలి
### -గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్ డిమాండ్

**కడప బ్యూరో సూర్య వాస్తవం:** గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆర్బీకే నియామకలలో గోల్ మాల్ జరిగిందని దస్త్రం గల్లంతు చేశారని తక్షణమే విచారణ చేపట్టాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్లో ఏవో విజయ్ కుమార్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిఎం ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ నాటి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్బీకే) సిబ్బంది నియామకాల్లో అప్పట్లో అనేక ఆరోపణలు, విమర్శలు వచ్చాయన్నారు. కడప వ్యవసాయశాఖ కార్యాలయంలో ఆర్బీకే సిబ్బంది నియామకానికి సంబంధించిన దస్త్రం మాయం కావడం వెనకాల వైసీపీ నేతల హస్తం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా 623 ఆర్బీకేల్లో సిబ్బంది నియామకాలు జరిగాయన్నారు. సచివాలయాల్లో వ్యవసాయ, ఉద్యాన, మత్స్య సహాయకులుకుగా నియమితు లైన వారిలో ఒకరు ఆర్బీకే లో ఉంటారన్నారు. ఉద్యోగంలో చేరిన అనంతరం కొంతకాలానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాల వారీగా సిబ్బంది సీనియారిటీ నమోదు చేయాల్సి




ఉండగా, అన్ని జిల్లాల్లోని ఆర్బీకేలో ప్రక్రియ ప్రారంభమైం దన్నారు. ఆ ప్రక్రియలో కడప జిల్లాలో సీనియార్టీ ప్రకారం నమోదు చేయడానికి సిబ్బంది వ్యవసాయశాఖ ఉన్నతాధికారిని కలిస్తే ఆ దస్త్రం కనబడడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అప్పటి నిబంధనలను అనుసరించి రోస్టర్ మేరకు నియామకాలు జరిగాయా? లేక ఒత్తిళ్లకు, తాయిలాలకు తలొగ్గి అర్హులకు అన్యాయం చేశారా? రోస్టర్ లో మార్పులు, చేర్పులు చేసి అర్హులకు అన్యాయం చేశారని అక్రమ మార్గంలో నియమించారని దస్త్ర మాయంపై విచారణ జరిపాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రెడ్డి సాయి పాల్గొన్నారు.

## మత్తులో పడితే జీవితాలు చిత్తు

### -డీఎస్పీ వీఎన్ కే చైతన్య విద్యార్థులకు సూచన

**రాజంపేట టౌన్ సూర్య వాస్తవం:** తాత్కాలిక ఆనందం కోసం సరదాగా ప్రారంభమయ్యే మాదకద్రవ్యాల కు యువత అలవాటు పడి బానిసలుగా మారితే వారి బంగారు భవిష్యత్తు అంధకారంగా మారడంతో పాటు వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని రాజంపేట డిఎస్పీ వీఎన్ కె చైతన్య తెలిపారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈరోజు రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల గ్యాలరీలో ఆ కళాశాలలోని విద్యార్థులకు రాజంపేట ఎక్సైజ్ శాఖ ఎస్సై సంధ్య మాదకద్రవ్యాల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రధానంగా యువత గంజాయి తదితర మత్తు పదార్థాలు అలవాటు పడుతున్నారని చెప్పారు. మరికొందరు నిషా కోసం మత్తుమందు ఇంజక్షన్ తీసుకుంటున్నారని చెప్పారు దేశంలో 62.5 మిలియన్ల మంది ప్రజలు ఆల్కహాలను 8.75 మిలియన్ల మంచి గంజాయిని 0.6 మిలియన్ల మంది మత్తు మందులు వినియోగిస్తున్నారని సర్వేలు చెబుతున్నాయన్నారు. ముఖ్యంగా 14 నుంచి 19 ఏళ్ల వయసు వారు ఎక్కువగా ఈ మాదొక ద్రవ్యాలకు మత్తు పదార్థాలు అలవాటు పడుతున్నారని అతి పేద కుటుంబాలకు చెందిన వారు లేదా అత్యంత సంపన్న కుటుంబాలు చెందిన యువత ఉంటున్నారని చెప్పారు గంజాయి కేసులో పట్టుపడితే 10 సంవత్సరాల శిక్షతోపాటు, 50000 జరిమానా పడుతుందని తెలిపారు. ఇప్పటికే ఈ తరహా శిక్షలు మాదకద్రవ్యాల మత్తులో రవాణాల ఊగిసలాడుతున్న చాలామంది యువకులకు పడ్డాయని తెలిపారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారికి మానవి శరీర భాగాలపై ప్రభావం చూపుతాయన్నారు. ముఖ్యంగా కళ్ళు, కాలేయం, మెదడు పై, చెవులు విద్యార్థులు




తదితరులు పాల్గొన్నారు గుండె, కర్ణాశయం, మూత్రపిండాలు తదితర అవయవాలపై ప్రభావం చూపుతాయని కావున యువకులు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉ ందాలని తెలిపారు. ప్రభుత్వం వీటి నివారణ కోసం యువతకు పాఠశాలలో కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. హై స్కూలు కళాశాల చదువుతున్న పిల్లలపై కుటుంబ సభ్యులు ఉపాధ్యాయ ప్రత్యేక దృష్టి సారిస్తూ ఉండాలన్నాడు. విద్యార్థుల ప్రవర్తనలో ఏమాత్రం మార్పు కనిపించినా కారణాలు తెలుసుకొనే ప్రయత్నం చేయాలన్నారు ఒకవేళ మాదకద్రవ్యాలు ఇతర దురాలవాట్లకు వారు పాల్పడుతూ ఉంటే వారికి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చి కట్టడి చేయాలని తెలిపారు. లేకుంటే జీవితాల చిత్తు జవుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు పిల్లల మీద అతి నమ్మకం పనికిరాదన్నారు. మా పిల్లలు అలాంటి తప్పు చేయరు అనే గుడ్డి నమ్మకంతో వదిలేస్తున్న పిల్లలే మత్తు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని చెప్పారు. ప్రేమ అప్యాయత నమ్మకం ఉండాల్సిందే దీంతో పాటు కనీస పరిరక్షణ కూడా అవసరం గంజాయి వినియోగం విక్రయాల్లో యువత ఎక్కువ ఉంటున్నారు పిల్లల ప్రవర్తన వచ్చే మార్పులు గమనించి ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మన్నూరు సిఐలు రవీంద్రనాథ్, మంజునాథరెడ్డి, పట్టణ పిఐ మద్దయ్య ఆచారి, ఎస్సైలు వెంకటేశ్వర్లు గౌడ్ లతోపాటు, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎంవి నారాయణ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి స్వర్ణలత, పీజీ కళాశాల ప్రిన్సిపల్ సమకా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## డయేరియాపై కీనాటంపల్లెలో అవగాహన ర్యాలీ

**యాదమరి సూర్య వాస్తవం:** యాదమరి మండల పరిధిలోని కీనాటంపల్లి గ్రామంలో బుధవారం డయేరియా పై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డయేరియా బారిన ప్రజలు పడే అవకాశం ఉందన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 30వ తేదీ వరకు డయేరియా పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. తాగునీటి కొళాయిలు విరిగిపోయి మురుగునీరు కలిసిపోవడం వర్షపు నీరు కుంటల్లో దోమలు పెరిగి వాటి వల్ల ఈ డయేరియా సోకుతుందన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితం కావడంతో పాటు నిల్వ ఉంచిన ఆహారాన్ని భుజించడం ద్వారా కూడా డయేరియా బారిన పడతారని ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పించి మండలంలో ఒక డయేరియా కేసు కూడా నమోదు కాకుండా




ప్రజలకు అవగాహన కల్పించాలని సిహెచ్ఓ లక్ష్మీనారాయణ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి దిల్షాద్, మహిళా ఆరోగ్య కార్యకర్త అమ్ములు, ఆశా కార్యకర్త అంజలి, నర్సింగ్ ట్రైనింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
గురువారం
27 జూన్ 2024





# మాదకద్రవ్యాల వల్ల భవిష్యత్ నాశనం

**మైదుకూరు సూర్య వాస్తవం:** ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి) కడప, ఎన్ఎస్-ఎస్ విభాగం వారు కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాపై అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ యువత మాదకద్రవేల జోలికి వెళ్లకుండా, వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు దుర్వినియోగం లేని సమాజ నిర్మాణం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా యువతకు ఈ విషయాన్ని వివరించాలని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల యువత భవిష్యత్తు దెబ్బతింటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు శివరామకృష్ణ డాక్టర్ నాగరాజు డాక్టర్ లీల వర్ధిని, అధ్యాపకులు అధ్యాపకేతర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# అగ్రస్థానంలో మైనింగ్ జింపెక్స్ కంపెనీ

## -ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** ఘనంగా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ దేశ చరిత్రలో కీర్తిశేషులు ఎస్పి గోఇంకా ప్రవేశపెట్టిన జింపెక్స్ కంపెనీ దాదాపు 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్లో ఎస్పి గో ఇంకా పాత్ర అమూల్యమైనదని ప్రముఖ మైనింగ్ అధినేత పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర్ నాయుడు కొనియాడారు .బుధవారం రైల్వేకోడూరు పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ హాల్ నందు జింపెక్స్ గోల్డెన్ సెలబ్రేషన్స్ నిర్వహించిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని జింపెక్స్ కంపెనీ అధినేత ఆర్ఎస్ గో ఇంకా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు, ఏపీ ఎండీ సి సీ పి ఓ సుదర్శన్ రెడ్డి, మాజీ సిపిఓ విజయ సిన్హా, వినోద్ చౌదరి, పాటు మంగంపేట ప్రముఖులు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్నారు. అనంతరం మాచినేని విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ ఆర్ యస్ గో ఇంకా 17 సంవత్సరాల వయసు నుండి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో వ్యాపారాన్ని భుజస్కంధాలపై వేసుకొని ఉన్నత శిఖరాలకు జింపెక్స్ కంపెనీని నడిపి ఇప్పటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో వారు పడిన శ్రమ అత్యంత గొప్ప విషయమని వారు అన్నారు. బాల్య దశ నుంచే జింపెక్స్ ను నడిపి వందలాది కుటుంబాలకు ఆహారాన్నిస్తూ, సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి దాదాపు వేతనాలు నెలకు 72 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదని ఆయన అన్నారు. ఆర్ ఎస్ గో ఇంకా అదేవిధంగా భారతదేశంలో నెంబర్ వన్ స్థాయికి జింపెక్స్ సంస్థలు తెచ్చి వేలాది మందికి ఉపాధి కల్పించడంలో ఆయన నిత్య కృషివలుడని ఆయన కొనియాడారు. సంస్థ నిలబడడానికి కారకులు ప్రముఖులు కీర్తిశేషులు వైయస్ రాజారెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి ,వైయస్ వివేకానంద రెడ్డి తదితరులతోపాటు ప్రముఖ ఐబిసి కంపెనీ ,సిఎంఆర్ కంపెనీ తోపాటు మంగంపేట వ్యాపారస్తులు గూనిపాటి సోదరులు కేశవులు, మాజీ ఎంపీ గూనిపాటి రామయ్య , గుత్తి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తదితరులు తమ సంస్థకు ఎంతో చేయూతనిచ్చారని వారి సేవలు మరువమని మాచినేని అన్నారు. దేశంలో అగ్రస్థానంలో నింపిన జింపెక్స్ కంపెనీని ఇతర దేశాలైన సింగపూర్, దుబాయ్, దావోస్ తదితర దేశాలలో అగ్రస్థానాన్ని సంపాదించిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసులు, నారాయణరెడ్డిలతో పాటు రంగంపేట మైనింగ్ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఎస్ గోయింకా ను ప్రముఖ రాజకీయ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానాన్ని నిర్వహించారు.




# డ్రగ్స్‌కు నో చెబుదాం

**-బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం**

**- మాదక ద్రవ్యాల వల్ల భవిష్యత్తు అందాకారం...**

**- పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**- దేశ భవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దాం.**

**- సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు..**

**- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి**

**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) :**యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు నో చెప్పి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి సూచించారు.నేడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, హిందూపురంలో చిన్న మార్కెట్ నుండి భారీ ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిన్న మార్కెట్ నుండి అన్ని కళాశాల పాఠశాల విద్యార్థుల చేత పోలీసులు అధికారులు ఏర్పాటు చేసిన ర్యాలీని జండా ఊపి ఎస్పీ ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో యువతి యువకులను ఉద్దేశించి ఎస్పీ ప్రసంగించారు. నేడు సమాజంలో యువతి యువకులు మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేగాక చిన్నచిన్న పరిశ్రమంలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు. పిల్లలను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని, అలాంటి మీరు మత్తు పదార్థాలకు బానిసలై భావితరాలను కోల్పోతున్నారన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కళలను బుగ్గిపాలు చేస్తున్నారని,డ్రగ్స్ వాడడం వల్ల, మైండ్ తో పాటు, ఆలోచించే శక్తిని కోల్పోతున్నడమే ,సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతు సంఘం నుండి దూరమవుతున్నారన్నారు. నేడు సంఘంలో పలువురు డ్రగ్స్‌కు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాలపడుతు, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఎస్పీ తెలియజేశారు. దేశంలో ఎక్కడైనా రాష్ట్రాల అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా యువతపై ప్రధానమని, అందుకోసం ఎవరు డ్రగ్స్ జోలికి వెళ్లకూడదన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన విద్యార్థులపై ఎలాంటి కేసులు పెట్టమని కేవలం కౌన్సిలింగ్ మాత్రమే ఇస్తామని, కేవలం వీటిని విక్రయించే వారిపైనే ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు తీసుకోవడమే కాక కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హోం మంత్రి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలన్న సంకల్పంతో ఉన్నారని మనమందరం రూపుమాపే విధంగా ముందుకెళ్లాలన్నారు. ప్రతి విద్యార్థి విద్యార్థులు తమ పాఠశాల సమీప ప్రాంతాలలో కానీ చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా కూడా ఉంచుతామన్నారు.జిల్లాలో పోలీసు యంత్రాంగం గంజాయి స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహిస్తు , రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటా మన్నారు., ప్రతి కేసులో విచారణ జరిపి ఎవరు వీటికి కారకులు అయ్యారు, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పమన్నారు. సమా జాన్ని కాపాడాల్సిన యువతి యువకులు ఈ డ్రగ్స్ అలవాటును విడి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నా ఎస్పీ సూచించారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు నో చెప్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లిదండ్రుల కన్న కలలను నిజం చేస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో, ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఏ ఎస్ పి నాగభూషణం, సేబ్ ఏ ఈ ఎస్, సుబ్రహ్మణ్యం, పెనుగొండ డిఎస్పి బాజీ జాన్ సైదా, సిఐలు శ్రీనివాసులు ,రియాజ్ అహ్మద్, శ్రీనివాసులు, ఎస్ఐలు, పట్టణవాసులు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గూగూడులో ప్రభుత్వ చేతి పంపులు కబ్జా

**నార్పల సూర్య వాస్తవం:** ప్రజల దాహార్తి తీర్చడం కోసం ప్రభుత్వం వారు వేసిన చేతి పంపులు(బోర్లు) కొందరు గ్రామస్తులు ఆక్రమించుకొని తమ సొంతానికి వాడుకోవడంతోపాటు కొందరు ఆ బోరును ఆక్రమించి పనిచేయకుండా నిర్మాణాలు చేపట్టడం విశేషం. వివరాల్లోకి వెళితే మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన మతసామరస్యానికి ప్రతికైనా గూగూడు కుళాయి స్వామి దర్శనం కోసం వచ్చే భక్తాదుల కోసం ప్రభుత్వం వారు గ్రామ సచివాలయం సమీపంలో ఒక బోరును ,అదేవిధంగా గూగూడు గ్రామం సబ్ స్టేషన్ దగ్గర ఒక బోరును ఏర్పాటు చేశారు.అయితే ఆ బోరులో ప్రజల అవసరాలు తీర్చేందుకు తగినంత నీరు ఉన్నా కూడా కబ్జాదారుల కబంద హస్తాల్లో ఉండడం వల్ల ఆ నీరు అందకుండా దుర్వినియోగం అవుతుంది. మరొకరుఏకంగా ప్రభుత్వ బోరును కబ్జా చేసిన ఒక వ్యక్తి తమ సొంతానికి వాడుకుంటున్నాడు. ప్రజలందరి కోసం వేసినటువంటి బోర్లను లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మించినటువంటి బోర్లను కొందరు నిరుపయోగం చేయడం, మరొకరు దుర్వినియోగం చేయడంతో ప్రభుత్వం అనుకున్న లక్ష్యం నెరవేయడం లేదు. గుగోడు కుల్లాయ స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే వేలాదిమంది భక్తుల దాహం తీర్చడానికి బోర్లు ఉపయోగపడతాయి. అయితే ఇలా కొందరు ప్రభుత్వ బోరు ఆక్రమించడం వల్ల ఆ లక్ష్యం నెరవేరకుండా పోతుంది. ఇప్పటికే గూగూడు గ్రామంలో నీళ్ల కోసం చాలా అవస్థలు పడుతున్నారు. వచ్చే నెల 7 తారీఖు నుంచి 17వ తారీకు వరకు గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. అయితే వచ్చే భక్తాల కోసము నీటి సౌకర్యం అందించడం కోసం ఈ బోర్లను వినియోగం చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆర్డబ్ల్యూషన్ అధికారులు






అనుకుంటున్నారు. అయితే ఈ కబ్జా కోరల్లో నుంచి వీటిని ఎలా బయటకు తీయాలని ఆలోచనలతో సతమతమవుతున్నారు.ఇదే విషయాన్ని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రనాథ్ రెడ్డి" సూర్య వాస్తవం"తో మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఈ బోర్లను ప్రజల కోసం నిర్మిస్తే ఒకరేమో వాటిని పని చేయకుండా నిర్మాణాలు చేపట్టారని, మరొకరు ఆ బోరును తమ సొంత దానికి వాడుకుంటున్నారని తెలియజేశారు. ఈ విధంగా ప్రభుత్వం ఆస్తులను ప్రభుత్వ వస్తువులను దుర్వినియోగము చేసుకుంటూ, నిరుపయోగం చేయడం అన్నది సరైన చర్య కాదన్నారు. ప్రభుత్వం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి రెండిటిని వినియోగంలో తీసుకోవడానికి తమ వంతు కృషి చేస్తానని ఇందుకు ఉన్నతాధికారుల సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. ఇదే విషయాన్ని మంగళవారం జరిగినటువంటి గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలపై మండలస్థాయి సమీక్ష సమావేశంలో అధికారులదృష్టికి తీసుకెళ్లారు.

# కోటంక సుబ్రమణ్యేశ్వర దేవాలయంలో చోరిని 5 రోజుల్లో ఛేధించిన పోలీసులు

- నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు. - తాళాలు పగులగొట్టి... చోరీ చేసి..

- 16.261 కిలోల వెండి ఆభరణాలు, తదితరాలు స్వాధీనం చేసుకున్న గార్లదిన్నె, సిసిఎస్ పోలీసులు





**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** ఈనెల 20 తేదీ రాత్రి గార్లదిన్నె మండలం కోటంక గ్రామ సమీపములో వెలసిన శ్రీ గుంటి సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయం తాళాలు పగులగొట్టి స్వామి వారికి చెందిన సుమారు 16 కేజీల వెండి ఆభరణములు, 8 తులాల బంగారు ఆభరణములు రెండు హుండీలు పగులగొట్టి రూ.15000/- నగదు ను గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారు. అలాగే సి.సి కెమెరాలకు సంబంధించిన హార్డ్ డిస్క్ ను కూడా ఎత్తుకెళ్లారు. చోరీకి గురైన మొత్తము సొత్తు విలువ రూ.16,55,000/- ఉంటుందనీ ఈ చోరీ ఘటనపై గార్లదిన్నె పోలీసులు కేసు నమోదు చేశారు. అరెస్ట్ అయిన నిందితుల్లో1) సి. పవన్ కుమార్,. వయస్సు 29 సం ,, లు, తురకల పట్నం గ్రామం, రొద్దం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా2) ఆవుల రాము ఏ యెరికల రాము వయస్సు 50 సం., ఎంఎంఎస్ మీదికె తండా, సి కె దిన్నె మండలం, కడప జిల్లా3) వెంకట రమణ వయస్సు 47 సం.,కొత్త మదరమ్ గ్రామం, ఒంటిమిట్టమండలంకడపజిల్లా4) ఇ. శ్రీనివాసులు, వయస్సు 35 సం., బాల కృష్ణ నగర్, కడప టౌన్‌నిందితుల గత నేర చరిత్ర పరిశీలిస్తే ప్రస్తుతం అరెస్టయిన ముఖ్య నిందితుడైన సి.పవన్ కుమార్ కర్నాటక లోని కోలాల, కొరటగేరే, పట్టణాయక్ హళ్లి, కడప జిల్లా లింగాల, సిద్దవటం పోలీసు స్టేషన్లలో దేవాలయాల దొంగతనాల కేసులలో నిందితుడిగా ఉన్నాడు. ఆవుల రాముపై ప్రకాశం జిల్లా మర్రిపాడు పోలీసుస్టేషన్ లో గంజాయి కేసు ఉందనీ తెలిపారు.

**స్వాధీనం చేసుకున్నవి :** సుబ్రమణ్యేశ్వర స్వామి మూల విరాట్ కు ధరింపజేసే రూ. 13 లక్షల విలువ చేసే 16.261 కేజీల వెండి ఆభరణాలు, నాలుగు బంగారు తాళిబొట్లు, రెండు ద్విచక్ర వాహనాలు, నగదు రూ.2500/-, నేరానికి ఉపయోగించిన ఐరన్ రాడ్, కట్టర్, కట్టింగ్ ప్లేయర్ మరియు క్యాటర్ బాల్ , సి సి కేమరాల హార్డ్ డిస్కు స్వాధీనం చేసుకున్నారు.

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో దర్యాప్తు తీవ్రం... ఛేదింపు** ఈకేసునుప్రతిష్టాత్మకంగాతీసుకోవాలని వెంటనే ఛేదించాలనిజిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి.శివారెడ్డి పర్యవేక్షణలో శింగనమల సీఐ శ్రీధర్, సీసీఎస్ సిఐ ఇస్మాయిల్,గార్లదిన్నెఎస్సైగౌస్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పడి కేసును చేదించారు.

**నిందితుల అరెస్ట్ :-** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు అహర్నిశలు శ్రమించి సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి దొంగతనము చేసిన నిందితులను బుదవారం ఉదయం అరెస్ట్ చేశారు.

**ప్రశంస :-** చోరీ జరిగిన ఐదు రోజుల్లో కేసును ఛేదించి చాకచక్యంగా నిందితులను అరెస్ట్ చేసి చోరి సొత్తును స్వాధీనం చేసుకొన్న సి.ఐ లు శ్రీధర్, ఇస్మాయిల్, ఎస్సై గౌస్ ఆధ్వర్యంలో ఫిరోజ్ సాహెబ్, .దివాకర్, ప్రసాద్, పోలీస్ కానిస్టేబుల్ దేవ్లా నాయక్, హెడ్ కానిస్టేబుల్ చంద్ర శేఖర్, శ్రీధర్ పాణి, మల్లికార్జున, శ్రీనివాసులు, కానిస్టేబుల్స్ రంజిత్ కుమార్, బాలకృష్ణలను జిల్లా ఎస్పీ గౌతమి శాలి అభినందించారు.

## మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి



**మైదుకూరు సూర్యవాస్తవం :** ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల జాగరుకులై ఉండి, వాటిని దూరంగా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. తదనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణారెడ్డి, ఇతర అధ్యాపకులు మరియు మైదుకూరు పట్టణంలోని ఎక్సైజ్ విభాగానికి చెందిన పోలీస్ శాఖ వారు, విద్యార్థిని విద్యార్థులు మైదుకూరు పట్టణంలోని బద్వేల్ సర్కిల్ నుండి రాయల కూడలి వరకు ఓ యువత మేలుకో డ్రగ్స్ మానుకో అంటూ, డ్రగ్స్‌కు బానిస కావొద్దు జీవితాన్ని కోల్పోవద్దు, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యం డ్రగ్స్ రహిత యువత వంటి అనేక స్లోగన్ల ద్వారా పట్ట ణంలోని ప్రజలను యువత ను మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. పట్ట ణంలోని రాయల కూడలి నందు మానవహారం నిర్వహించి తర్వాత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ సి కోఆర్డినేటర్ అయ్యవారు రెడ్డి తెలుగు అధ్యా పకులు శ్రీమతిఅనురాధవాణిజ్య శాస్త్ర అధ్యాపకులు చెన్న రాయుడు గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నవనీశ్వర్ రెడ్డి కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు శ్రీనివాసులుస్కిల్‌హబ్ అధ్యాపకులు కేశవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ మస్తాన్ మరియు వారి పోలీస్ బృందం పాల్గొని కార్యక్రమంలో విజయ వంతం చేశారని ప్రిన్సిపల్ తెలియజేశారు.

## జూనియర్ ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో శ్రీ విద్యా విద్యార్థులకు చక్కని ఫలితాలు

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** జూనియర్ ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో శ్రీ విద్యా విద్యార్థులకు చక్కని ఫలితాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ కె.ఓ.వి. రమణారావు తెలిపారు. బుధవారం విడుదలైన జూనియర్ ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను తేజశ్విని 467, గీతాంజలి 465, సనాసుహాన -ట 465, ముస్కాన్ 465, లిఖిత, సాహితీ, ఉష్మశ్రీ 464, నస్రీన్ 463, రాజేశ్, నవ్య శ్రీ, యోషిత 462, నాగ గాయత్రి, హాసిని 460, జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను సఫియా 434, మూయిజ్ 433, రహమతున్నీసా బేగం,షబ్రీన్432, తహసీన్ 431, నౌస్సిన్ భాను 430 మార్కులు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా బుధవారం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు శ్రీకాంత్ కుమార్ రెడ్డి, రామమోహన్ లు అభినందించారు.



## రైల్వే కోడూరులో మత్తు పదార్థాలపై పోలీసులు అవగాహన



**రైల్వే కోడూరు సూర్యవాస్తవం :** రైల్వే కోడూరు పట్టణంలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యదశనించే మత్తు పదార్థాలను వ్యతిరేకించాలని వాటిజోలికివెళ్లకుండాతల్లిదండ్రులు,ఉపాధ్యాయులుప్రత్యేక శ్రద్ధ కనబరచాలని రైల్వే కోడూరు సిఐలు టి బాబు సురేందర్ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ జూనియర్ కళాశాలలు విద్యార్థిని విద్యార్థులలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు జోలికి వద్దు అని నినాదాలు చేశారు. ఆర్ఎస్ రోడ్డు నుండి బస్టాండు వరకు భారీగా ర్యాలీని నిర్వహించి,బస్టాండ్‌వద్దమానవ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞను నిర్వహించారు.

# ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

- అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్

- జిల్లా ఎస్పీ ఆదేశాలతో అనంతపురంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం ర్యాలీ



**అనంతపురం క్రైం సూర్యవాస్తవం:** ప్రాణాంతకమైన మాదక ద్రవ్యాలకు ప్రతీ ఒక్కరూ దూరంగా ఉండాలని అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశాల మేరకు అనంతపురంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. స్థానిక క్లాక్ టవర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సుభాష్ రోడ్డు, సప్తగిరి సర్కిల్, వై జంక్షన్ ల మీదుగా జడ్పీ కార్యాలయం వరకు కొనసాగింది. మత్తు పదార్థాల జోలికెళ్లి బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని డీఎస్పీ సూచించారు. డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపించడంలో ప్రతీ ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకుని మంచి జీవితాన్ని నిర్మించుకోవాలని కోరారు. మాదకద్రవ్యాలు రవాణా చేసినా, విక్రయించినా, సేవించినాకఠినచర్యలుతీసుకుంటామనిడీఎస్పీపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర సి.ఐ లు రెడ్డెప్ప, క్రాంతికుమార్, ప్రతాప్ రెడ్డి, నారాయణరెడ్డి, సెబ్ సి.ఐయల్లయ్య వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే అమృతం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత



**అనంతపురం వైద్యం (సూర్య వాస్తవం) :** తల్లిపాలు అమృతంతో సమానమని, అవే బిడ్డకు శ్రేష్టమని అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత అన్నారు. అనంతపురంలోని పెద్దాస్పత్రిలో నర్సులకు బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో గర్భిణులు, బాలింతలకు తల్లిపాలవిశిష్టతఅవగాహనఅనే అంశంపై ఆమె మాట్లాడారు. నేటి యువతులు అందం పోతుందనే ఉద్దేశంతో పిల్లలకు చనుబాలు ఇవ్వకుండా డబ్బా పాలకు అలవాటు చేయడం దురదృష్టకరమన్నారు. ఇది పెరిగే బిడ్డల ఎదుగుదల, ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. తల్లిపాల విశిష్టతను ప్రతి తల్లి గుర్తించి, బిడ్డలకు పాలు ఇచ్చేందుకు ప్రయత్నం చేసేలా చూడాలని కోరారు. గైనిక్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుచిత్ర, చిన్నపిల్లల డిపార్ట్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ దిన్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి, రజిని, ట్రైనింగ్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఐ.భాస్కర్‌నాయక్,డాక్టర్‌శ్రీధర్,డాక్టర్‌హరిణి, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి వద్దు.. ఆరోగ్యమే ముద్దు

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ

**సిద్దవటం సూర్య వాస్తవం :** గంజాయి వద్దు.. ఆరోగ్యమే ముద్దు అని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగరాజు అన్నారు. సిద్దవటంలో బుధవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన సమాజంలో విద్యార్థులు అభివృద్ధి చెందాలన్నారు. విద్యార్థులు సిగరెట్, గంజాయి, గుట్కాల జోలికి వెళ్లకూడదన్నారు. వాటి జోలికి వెళ్లిన వారు క్యాన్సర్ వంటి రోగాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న, ఎస్ఈబి ఎస్సై బాబు, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన మక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు (సూర్యవాస్తవం) :** నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం కొర్లకుంట క్రాస్ వద్ద సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సూపర్ మార్కెట్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు సూపర్ మార్కెట్ యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అత్యంత నాణ్యమైన ప్రమాణాలతో కూడిన వస్తువులను సకాలంలో అందించనప్పుడే మీ సంస్థకు మంచి పేరు సంపాదించుకోవాలని ఆయన అన్నారు. ఇక్కడ చుట్టుపక్కల గ్రామాలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సూపర్ మార్కెట్ వల్ల బలిజిపల్లి, ముక్కావారిపల్లి, గొల్లపల్లి, ఎల్లాయిపల్లి, కొర్లకుంట తదితర గ్రామాలకు అనువుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు, కూటమి జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీల నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అతిసారా వ్యాధి సోకకుండా చర్యలు



**సిద్దవటం సూర్య వాస్తవం :** అతిసారా వ్యాధి సోకకుండా చర్యలు చేపట్టినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు తెలిపారు. సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పార్వతీపురం, అలీ నగర్ గ్రామాల్లోని మురికి కాల్వల్లో బుధవారం అబేట్ ద్రావణాన్ని పిచకారి చేయించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. వర్షాలు కురవడం వల్ల మురికి నీటి కాల్వల్లో దోమలు ప్రబలే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో ఏఎన్ఎం లు సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన కాపు సంఘం నేతలు

**గుంతకల్లు ప్రతినిధి (సూర్యవాస్తవం) :** కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబుని బుధవారం అనంతపురం జిల్లా జనసేన జిల్లా కార్యదర్శి రాయల్ లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో సురేంద్రబాబు నీ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ రాజకీయ అరంగటం చేసిన అందరి ఆపద్బాంధవుడు ముద్దుబిడ్డ అవును నేనే సురేంద్రబాబు రాబోయే రోజుల్లో మరింతమైన ఉన్నత పదవులు అనుభవించాలన్నారు ఎందుకంటే చాలామంది ఎన్నికలు అయిన తర్వాత ప్రజలను పట్టించుకునే వారు లేరు చంద్రబాబు నిరంతరం ప్రజల కోసం పోరాడి ఎంతో మంది వేల కుటుంబాలలో వెలుగులు నింపిన నాయకుడు సురేంద్రబాబు అన్నారు అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ నా దగ్గరకు వచ్చి గుర్తుపెట్టుకుని సన్మానించినందుకు చాలా సంతోషంగా ఉందని హర్ష వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఆమిదాల కిష్టప్ప. మరియు. బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ మరియు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



## జైల్ నుండి విడుదలైన కార్యకర్తలను పరామర్శించిన బత్యాల

కక్షపూరితంగా వ్యవహరించిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం - అండగా అందుబాటులో ఉంటా...టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట టౌన్ సూర్య న్యూస్ :** ఎన్నికల రోజు రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేటమండలం దలవాయిపల్లి పోలింగ్ కేంద్రం నందు జరిగిన ఘర్షణలో దలవాయిపల్లికి చెందిన మల్లు వెంకటేశ్వర రెడ్డి అలియాస్ రాజారెడ్డి, మల్లు సిద్దారెడ్డి ,ప్రవీణ్ కుమార్ రెడ్డి, దస్తగిరి, సిద్దిక్ లను తప్పుడు కేసు బనాయించి వారిని జైల్లో వేసిన విషయం అందరికీ తెలిసిందే వారికి మొన్న బెయిల్ మంజూరై జైలు నుండి ఇంటికి రాగా బుధవారం నాడు వారి ఇండ్లకు వెళ్లి మాజీఎమ్మెల్సీ,తెలుగుదేశంపార్టీరాష్ట్రప్రధానకార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్య పడొద్దు.. అండగా ఉంటా.. ఏ కష్టంవచ్చినా ఆదుకుంటాననిఆయన భరోసా ఇచ్చారు., అలాగే కక్షపూరితంగా వ్యవహరించి అక్రమ కేసులు పెట్టిన ఏ ఒక్కరిని వదిలిపెట్టనని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోపలువురుటిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛత్రపతి సాహూ మహారాజ్ 150వ జయంతి వేడుకలు

– బిఎస్పీ జిల్లా అధ్యక్షులు డి ఎస్ జయరామ్



సాహూ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**దువ్వూరు, సూర్యవాస్తవం :** చత్రపతి సాహు మహారాజ్ 15వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు డిఎస్ జయరాం పేర్కొన్నారు. బుధవారం దువ్వూరుమండల కేంద్రంలోని బిఎస్పీ కార్యాలయం నందు భరతదేశ రిజర్వేషన్ల పితామహుడు, చత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం బిఎస్పీ మహిళా అధ్యక్షురాలు యం. కుమారి అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు జయరాం మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిగా బరోడా సంస్థానము నుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువు కొరకు స్పాన్సర్ చేసిన చత్రపతి సాహు మహారాజ్ అని అన్నారు. భారత రాజ్యాంగ రచనలో పేద విద్యార్థులు చదువుకొనుటకు లండన్ తదితర దేశాలకు పోవుటకు ఆర్థిక రిజర్వేషన్ సాహు మహారాజ్మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టారు. అందుకు నేటికి విదేశీ విద్య అని పిలువబడుతూ పేద విద్యార్థులుచదువుకొనిఉన్నత శిఖరాలకు ఎదిగారు అని అన్నారు. అందులో భాగంగా బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా ఎదిగారు అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు వెంకటనారాయణ,కుమారి,జయకుమార్, గంగన్న, చెంద్రా యుడు,ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు

## అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

సంబంధిత వార్డెన్ వంట మనిషిని సస్పెండ్ చేయాలి



**కడప ప్రతినిధి సూర్య వాస్తవం :** ముద్దనూరు మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్నందువిద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కారణం చేత 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలు కావడం జరిగింది దీనికి కారణమైనటువంటి హాస్టల్ వార్డెన్ వంట మనిషిని సస్పెండ్ చేయాలని డివైఎఫ్ఐ, టిఎన్ఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం ఎస్సీ హాస్టల్ నందు అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించి సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శివీరనాలశివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అస్వస్థతకు కారణం వార్డెన్ నిర్లక్ష్యమే అని స్పష్టంగా అర్థం అవుతుందని అదేవిధంగా భోజనం సరిగ్గా చేయడం లేదని,వంట మనిషి ప్రసాదు విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నాడని వార్డెన్ మనోహర్ దృష్టికి తెచ్చిన పట్టించుకోక పోవడం చేతనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. హాస్టల్లో విద్యార్థుల పర్యవేక్షణ పూర్తిగా లోపం కనబడుతుంది అన్నారు. కాబట్టి అస్వస్థతకు గురైన విద్యా ర్థులకు మెరుగైన వైద్యం అందించాలని వార్డెన్ మనోహర్ నీ వంట మనిషి ప్రసాద్ ని సస్పెండ్డిమాండ్ చేస్తున్నా మన్నారు. సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధి సిద్దార్థ రాయల్ మాట్లాడుతూ విద్యార్థులకు అస్వస్థతకు గురవడం బాధాకరమని ఇటువంటి సంఘటనలుమళ్లీపునరావృతం కాకుండా ఉన్న తాధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన పౌష్టిక ఆహారం ఇవ్వడం లోపం కారణం చేత మిస్ బిల్లులు, ఇతర వాచ్మెన్ ట్యూటర్ వంటి పోస్టులు భర్తీ చేయకపోవడం చేత వార్డెన్లకు అధిక భారం అవుతుంది. దీని కారణం చేత గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో పోస్టులు భర్తీ కాకపోవడంతోఅనేక రకాలుగా హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు గురయ్యారు. గత ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకుమెస్ బిల్లులు చెల్లించకుండా పెండింగ్ పెట్టింద న్నారు. కావున ఇప్పుడు నూతనంగా ఏర్పడినకూటమిప్రభుత్వం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులులేకుండావాళ్ళకిపౌష్టికాహారం అందించే విధంగా ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా చూసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ప్రభుత్వం ఆ విధంగా చర్యలు చేపడుతుందనితెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మహేష్ ఎస్ఎఫ్ఐ ముద్దనూరు మండల నాయకులు గణేష్ నవీన్ గోపాల్ రాజమోహన్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సుమంత్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా కల్పించిన యువ నాయకుడు ఈశ్వర్



**పామిడి (సూర్య వాస్తవం):** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరామ్ కుమారుడు. ఈశ్వర్ పామిడి మండలంలో ఉన్నటువంటి ఎగ్గువ తండా గ్రామంలో వాంతులు విరోచనాలు అయ్యి అనారోగ్యంగాతో ఉన్నందున మెరుగైన.వైద్యం కోసంవెళ్ళిన అక్కడ కూడా ఆమె వైద్యం చేస్తుండగా రేణు దేశాయ్ అక్కడికక్కడే మరణించారు వీరి తోపాటు అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేష్ నాయక్ మరణించారు. విషయం తెలుసుకున్న గుమ్మనూరు ఈశ్వర్ బుధవారం ఆ గ్రామంలో పర్యటించి వాళ్ళ కుటుంబాలకు భరోసా కల్పించడమే గాక గ్రామంలో ఈ. మంచి నీటి సమస్య ఉన్నందున వాంతులు విరోచనాలు జర గడం జరిగినది సంబంధం అధికారులు మాట్లాడి త్వరలో ఇలా సమస్య రాకుండా చూస్తానని త్వరలో.మీ గ్రామానికి ఇటువంటి సమస్య రాకుండా చూస్తానని గ్రామస్తులతో. ఈశ్వర్.హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి రామాంజనేయులు నాయక్ రమేష్ నాయక్.పల్లె శ్రీనివాసులు. రవి.తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# పేద పిల్లలకు విద్యా పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## విద్యాలయాల్లో నిజంగా అర్హులైన వారికి ప్రవేశం కల్పించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం క్రైం ( సూర్యవాస్తవం):** సమాజంలోని అట్టడుగు వర్గాలకు చెందిన కుటుంబాల్లోని పేద పిల్లలకు విద్యా పథకాల అమలులో విద్య, సాంఘిక సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. బుధవారంఅనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో రెసిడెన్షియల్ పాఠశాలల అడ్మిషన్లు, అదనపు తరగతి గదులు, రైట్ టు ఎడ్యుకేషన్, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణంగా జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల కన్నా వివిధ సంక్షేమ శాఖల గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో చదువుకునేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని, వాటిలో వసతి కూడా అక్కడే ఉండడం అందుకు కారణం అన్నారు. ముఖ్యంగా అనాధలు, నిరుపేదలు, ఇతర అట్టడుగు వర్గాలకు చెందిన పిల్లలను ఈ విద్యాలయాలు ఎంతగానో ఆదుకుంటున్నా యన్నారు. విద్యాలయాల్లో నిజంగా అర్హులైన వారికి ప్రవేశం కల్పించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రాధాన్యత ఇస్తూనే మిగిలిపోయిన సీట్ల విషయంలో నిజంగా అవసరమైన వారికి సీట్లను కేటాయించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇందుకోసం జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి నేతృత్వంలో డిఇఓ, సాంఘిక సంక్షేమశాఖజెడి,ఇతరసంక్షేమ శాఖ అధికారుల అందరితో ఒక సమన్వయ కమిటీని జిల్లా కలెక్టర్ రూపొందించారు. ఈ కమిటీ ప్రస్తుతం ఆయా విద్యాలయాల్లో మిగిలిపోయిన సీట్లకు అర్హులను ఎంపిక చేయడంతో పాటు ప్రతినెలా సమావేశమై ప్రగతిని సమక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వివిధ విద్యాలయాల్లో సీట్లు కోరుతూ అర్జీదారులు జిల్లా కేంద్రం వరకు రావాల్సిన అవసరం లేదని, మండల కేంద్రాల్లోనే అర్జీలను తీసుకొని సమన్వయ కమిటీకి పంపాలని, వాటిపై అర్జీలు వచ్చిన 24 గంటల్లో సమన్వయ కమిటీ నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మెరిట్ లిస్ట్, ప్రొసీజర్ ప్రకారం సీట్ల కేటాయింపు చేయాలన్నారు. ఇప్పటికే ఆయా విద్యాలయాల్లో సీట్లు వచ్చిన వారికి 24 గంటల్లోపు ఫోన్ చేయాలని, విద్యాలయాల్లో చేరతారా లేదా అని అడిగి తెలుసుకోవాలని, వారం రోజుల్లోపు సీట్లు పొందిన విద్యార్థులు విద్యాలయాల్లో చేరాలని తెలపాలన్నారు. అన్ని విద్యాసంస్థలతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా పాఠశాలల్లో మనబడి నాడు - నేడు కింద అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని, సమస్య ఎక్కడ ఉంది అనేది తెలుసుకొని వివరాలను అందించాలన్నారు. విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు త్వరగా అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, డీఈవో వరలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డీవిఈవో వెంకటరమణ నాయక్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ డిసిఓ మురళీకృష్ణ, బీసీ రెసిడెన్షియల్ స్కూల్ కన్వీనర్ సంగీత, ఎస్ఎస్ఏ ఈఈ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న మాజీ మంత్రి



**రామకుప్పం సూర్యవాస్తవం:** రామకుప్పం మండల జడ్పీటీసీ నితిన్ రాఘవరెడ్డి వివాహ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుంగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి వధూవరులు వేదాంషా రెడ్డి రాజుపేట నితిన్ రాఘవ రెడ్డి లను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో పలమనేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎన్ వెంకట్ గౌడ, చిత్తూరు జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కుప్పం ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, కుప్పం ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్, కుప్పం అవినాష్, మణీంద్రం పంచాయతీ సర్పంచ్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ ఫలితాల్లో కడప జిల్లాలో 37 శాతం ఉత్తీర్ణత

**కడప బ్యూరో సూర్య వాస్తవం :** బుధవారం సాయంత్రం ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. కడప జిల్లా నుంచి 5740 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 2117 మంది పాసయ్యారు. జిల్లాలో 37 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రాష్ట్రంలోనే శ్రీకాకుళం 21వ స్థానంలో నిలిచింది. అలాగే ఒకేషనల్ గ్రూప్ లో 519 విద్యార్థులు రాయగా 171 మంది పాసయ్యారు. 33 శాతం పాస్ పర్సంటేజ్ నమోదైంది.

# పారిశుధ్యం పనులు మెరుగు పరచండి..!

## మండల ప్రత్యేక అధికారి మైఖేల్ రాజీవ్ - ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి మైఖేల్ రాజీవ్



సమావేశానికి హాజరైన అధికారులు

**దువ్వూరు సూర్య వాస్తవం :** మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యం పనులు మెరుగు పరచాలని,ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మండల ప్రత్యేక అధికారి మైఖేల్ రాజీవ్, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, జెడ్పిటిసి సభ్యులు మెరువ కృష్ణయ్య యాదవ్, మండల ప్రత్యేక అధికారి మైఖేల్ రాజీవ్, ఎంపీడీవో ఎస్. సుగుణ శ్రీ ,తహసిల్దారు ఉమారాణి లు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావున అంటువ్యాధులు విజృంభిం చకుండా గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు ప్రతి గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఎక్కడపడితే అక్కడ పిచ్చి మొక్కలను ఉంచకూడదని వారు తెలిపారు. అన్ని గ్రామాల్లో మంచినీటి ట్యాంకులలో వారానికి ఒకసారి ట్యాంకులను శుభ్రత చేసి, బ్లీచింగ్ పౌడర్ కలిపి మంచినీటి సరఫరా చేయాలని వారు తెలి పారు. దీనివలన డయోరియా రాకుండా నివా రించ వచ్చునని తెలిపారు. మధ్యాహ్న భోజనం పిల్లలకు మెను ప్రకారం అందించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నుంచి లభించే విద్యాసామాగ్రిని అందాలని తెలిపారు. అలాగే , వ్యవసాయ, హార్టికల్చర్, విద్యుత్ శాఖ , త్రాగునీటి సమస్యపై, పంచాయతీరాజ్ శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య ,పశుసంవర్ధన శాఖ, ఐసిడిఎస్ వారి శాఖల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షురాలు మాదం ప్రభావతి, ఈఓపిఆర్డి శివప్రసాద్ ,డిప్యూటీ తహసిల్దార్ ఖాన్, గృహ నిర్మాణ శాఖ డి ఈ పాండురంగారెడ్డి, వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి,హార్టికల్చర్ అధికారి రామకృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ వీరారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, పంచాయతీరాజ్ శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం ,ఎంఈఓ భాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి ,సౌజన్య, ఉపాధి హామీ ఎపిఓ వసంత కుమార్, వెలుగు ఏపిఎం శ్రీధర్, పశువైద్యాధికారి రవీంద్రారెడ్డి, మండల ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# జోయ మొబైల్స్...ఇచ్చట అన్ని మొబైల్స్ రిపేరు చెయ్యబడును...

## - సరసమైన ధరలకే...




**అనంతపురం క్రైం (సూర్య వాస్తవం):** మీ స్మార్ట్ మొబైల్స్ రిపేర్ వస్తున్నాయా అయితే ఇక్కడికి వెళ్ళండి.. పదే పది నిమిషాలలో మీ స్మార్ట్ ఫోన్లు ను ఇట్టే రిపేర్ చేసేస్తాను అంటున్నారు జోయ మొబైల్స్ జబి. అనంతపురం నగరం లో స్తానిక కమల నగర్ లో జోయా మొబైల్స్ తెలియని వారు ఉండరు. మొబైల్స్ రిపేరు చెయ్యడంలో జిల్లా లోనే తనకు మంచి గుర్తింపు ఉంది 20 సంవత్సరాల అనుభవంతో ఎలాంటి స్మార్ట్ ఫోన్ అయినా రిపేరు చేయడంలో జబి దిట్ట.. అధునూత సాంకేతిక పరిజ్ఞానం తో మిషన్స్ తో మొబైల్ ఫోను లో ఎలాంటి ప్రాబ్లం ఉన్న ఇట్టే పసిగట్టేస్తడు జోయ మొబైల్స్ జబి

# శివయ్యకు మొక్కు చెల్లించు కుంటున్న నాగేశ్వర కొన మాజీ చైర్మన్ గంగవరం.ఆదినారాయణ రెడ్డి



**ఖాజీపేట సూర్య వాస్తవం :** సార్వత్రిక ఎన్నికల్లో టి.డి.పి ఎమ్మెల్యే పుట్టా.సుధాకర్ యాదవ్ గెలుపొందిన శుభ సందర్భంగా బుధవారం రోజున నాగేశ్వర కోన మాజీ చైర్మన్ గంగవరం ఆదినారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఖాజీపేట మండల పరిధిలోని నాగనాదేశ్వర కోనలో 101 టెంకాయ కొట్టి మొక్కుబడి చెల్లించారు అనంతరం అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా.సుధాకర్ యాదవ్ పాలన సజావుగా సాగిపోవాలని మైదుకూరు నియోజకవర్గం లోని ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరగాలని వారు దేవున్ని ప్రార్థించామని పేర్కొన్నారు అనంతరం నాగేశ్వర కోన మాజీ చైర్మన్ గంగవరం ఆదినారాయణ రెడ్డి మాట్లా డుతూ పుట్టా విజయానికిసహకరించిన నియో జక వర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుకుం టున్నాన న్నారు కీర్తి శేషులు గంగవరం రామిరెడ్డి మాజీ మంత్రి డాక్టర్ డి.యల్ రవింద్ర రెడ్డి వారి ప్రోత్సా హకంవలన ఈఆలయం అభివృద్ధి చెందిందని అంతేకాకుండా రావుల పల్లె గ్రామ ప్రజల కృషి ఎంతో ఉందన్నారు 2006వ సంవత్సరంలో ఎండో మెంట్ చేరికతో ఆలయానికిరాజకీయాలు అంటుకున్నా యని రాజకీ యాలు మాని గుడి అభివృద్ధికి సహ కరిం చాలనివారుసూచించారు ఈ కార్యక్రమంలో ఖాజీ పేట టి.డి.పి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి ఇరగంరెడ్డి. ప్రతాప్ రెడ్డి ఇరగంరెడ్డి. ప్రసాద్‌రెడ్డి నంద్యాల సుబ్బయ్య యాదవ్ హరినాథ్ రెడ్డి సుమన్ రెడ్డి కిషోర్ కుమార్ రెడ్డి మురళి మోహన్ రెడ్డి లాయర్ నారాయణరెడ్డి కృష్ణ చైతన్య రెడ్డి బొగ్గుల. ఓబుల్‌రెడ్డికోర.చంద్రారెడ్డి మీసాల. విశ్వేశ్వర రావుమీసాల.విజయ్‌మోహన్ పల్లె గంగాధర్ శీలం.రమేష్ బాబు మండలంలోని పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు పంపిణీ

**చెన్నూరు సూర్య వాస్తవం :** మండలం లోని ముండ్లపల్లె ప్రాథమిక పాఠశాల తెలుగునందుచదువుతున్న విద్యార్థులందరికీ నోట్ బుక్కులు, పాఠ్యపుస్తకాలను మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి ఎంఈఓ-2 సునీత చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎంఈఓ మాటాడుతూ, విద్యార్థులందరూ క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని, అలాగే విద్యార్థులకు ఏవైనా నోట్ బుక్కులు , పాఠ్య పుస్తకాలు , షూస్ ,బ్యాగ్స్ వంటి విద్యా సామాగ్రి ఏవైనా అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు, అదేవిధంగా విద్యార్థులందరికీ మెనుతో కూడిన భోజనం అందించాలని , పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అక్కడ ప్రధాన ఉపాధ్యాయులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి చిన్నపరెడ్డి, నిర్మలా దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# సామాన్యుల ప్రభుత్వం.. సరికొత్త పాలన నా విధానం

అధికారులకు తేల్చి చెప్పిన సిఎం చంద్రబాబు - అధికారులు ఫిజికల్...వర్చ్యువల్ పని విధానాలకు సిద్దపడాలి

కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి - కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు కనిపించకూడదు

రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తేవేయండి - రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కుప్పం నుండే శ్రీకారం

రానున్న రోజుల్లో కుప్పంలో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం




**కుప్పం సూర్య వాస్తవం :** పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుండే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం...పేదరికం లేని మండలం పేదరికం లేని నియోజకవర్గంగా ముందు కుప్పాన్ని తయారు చేస్తామన్నారు. దీని కోసం ఒక ప్రణాళికతో అధికారులు పనిచేయాలన్నారు. సింపుల్ గవర్నమెంట్...ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధానమని అధికారులకు తెలియజేశారు. గత అడ్మినిస్ట్రేషన్‌కు...ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉండబోతుందని సిఎం అన్నారు. అధికారులు ఫిజికల్... వర్చ్యువల్ పని విధానాలకు సిద్దపడాల న్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్దమీటింగ్ లు, భారీ కాన్వాయ్ లతో సైరన్ల మోత తో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండబోవని చెప్పారు. సాయంత్రం 6 గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు కూడా ఇప్పటికే చెప్పానన్నారు. అధికారుల కూడా ఫాస్ట్‌గా రియాక్ట్ అవ్వాలి... ఎఫెక్టివ్‌గా కార్యక్రమాలు ఉండాలి అని సిఎం సూచించారు. కుప్పం అతిధి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధ వారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికా రులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభిం చాలని సూచించారు. సమీక్షంలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి,అక్రమాలుఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయండి...రౌడీయిజం చేసేవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిం చాలి. గత 5 ఏళు అధికారులు మనసు చంపుకుని పనిచేశారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారు. నా సొంత నియోజకవర్గానికి నేను రాలేని, మాట్లాడలేని పరిస్థితిని గత ఐదేళ్లలో కల్పించారు. నా పైనా హత్యాయత్నం కేసు పెట్టారు. 2019 వరకు నాపై ఒక్క కేసు కూడా లేదు...కానీ గత 5 ఏళ్లలో అక్రమ కేసులు అనేకం పెట్టారు. ప్రభుత్వ వ్యవస్థలు నాశనం అవ్వడంపై నేను చాలా బాధపడ్డాను.కుప్పంలోమళ్లీప్రశాంతమైన వాతావరణం రావాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**ప్రణాళికలు సిద్ధం చేయండి...మార్పు కనిపించాలి :** "నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లు విసురుతున్నాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తికి ప్రణాళిక సిద్ధం చేయండి. వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకు రావాలి. డైరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. కుప్పానికి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తాం. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పాన్ని ఎడ్యుకేషన్ హబ్ చేస్తాం అని అన్నారు. యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రైతులకు సబ్సిడీలు అందించడం పై దృష్టి పెట్టాలని అధికారులకు సిఎం సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని...నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలని అధికారులకు, సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.



# అమృత నగర్ స్థలాలకు మౌలిక వసతులు కల్పించాలి




**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** అమృత నగర్ స్థలాలకు మౌలిక వసతలు కల్పిం చాలని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని సిపిఎం కార్యదర్శి సత్యనారా యణ కోరారు. బుధవారం ఆయన ఈ విషయమై స్థలాలు తీసుకున్న బాధితు లతో పాటు ఎమ్మెల్యే ను కలిశారు. అనంతరం మాట్లాడుతూ 2008లో మరియు 2018లో దాదాపుగా 2500 మందికి స్థలాలు ఇవ్వడం జరిగింది దాదాపుగా 15 సంవత్సరాల కావస్తున్నా అక్కడ మౌలిక వసతులు కల్పించలేదని, అక్కడ కరెంటు మంచినీరు రోడ్లు హౌసింగ్ లోన్లు ఏర్పాటు చేయాలని కోరారు. తమ సొంత డబ్బులు లక్షలు ఖర్చుపెట్టి బేసి మట్టాలు మరియు కొందరు స్లాబ్ లెవల్ వరకు వేసుకో వడం జరిగింది కానీ మౌలిక వసతులు లేవని వివరించారు. కాగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే సమస్య పరిష్కరి స్తామని, ఇప్పుడు ఎవరైనా ఇల్లును పూర్తి నిర్మించుకొని ఉంటే అటువంటి వారికి కరెంటు ఏర్పాటుచేయమని విద్యుత్ డిఈశ్రీనివాసరెడ్డికిఫోన్‌ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో హసీనా, పుష్పలత, నర్సింలు, పెంచల్ రెడ్డి, హరి, డివైఎఫ్ఐ నాయకుడు విశ్వనాథ్, చంటి,బాబు, మల్లిక, భాను, పార్వతి, గోవిందమ్మ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మే ఆ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుని రక్తదానం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ సభ్యుని ద్వారా బుధవారం రక్తదానం చేయించారు. స్థానిక తేజ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న టీ.భయమ్మ అనే మహిళకి రక్తం తక్కువగా ఉండటంతో ఏ పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు భరత్ కుమార్ రెడ్డి చేత సురక్ష బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,ఫౌండేషన్‌టౌన్‌వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహము విజిట్,న్యాయ విజ్ఞాన సదస్సు

**కడప సూర్య వాస్తవం :** ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కడప పట్టణం ప్రకాష్ నగర్ లో గల ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహమును విజిట్ చేయడం జరిగినది. పిల్లలు ఏ ఏ తరగతులను అభ్యసిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు, క్రమశిక్షణ తో విద్యను అభ్యసించాలి, చదివిన సంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకుని రావాలి, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, భారత రాజ్యాంగము, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015, పిల్లల విద్యా , ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈకార్యక్రమంలోబీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# విధులను సక్రమంగా నిర్వహించాలి

రోగులకు అందుబాటులో ఉండాలి

ఆకస్మికంగా వీరబల్లి పిహెచ్‌సి పరిశీలన

అన్నమయ్య జిల్లా వైద్యాధికారి కొండయ్య

**అన్నమయ్య సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య బుధవారం వీరబల్లి లోని పిహెచ్ సి నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదేవిధంగా ల్యాబ్, ఫార్మసీ, వార్డ్ లను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు, విధులకు సక్రమంగా వస్తూ సమయ పాలన పాటించాలన్నారు. అదే విధంగా రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. హెల్త్ క్యాంపులు, ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగామ్,డెలివరీస్ , బీసీ జి వాక్సినేషన్,ఇమ్యూన్యేషన్ తదితర ప్రోగ్రామ్స్ గురించి డాక్టర్ మనీష తో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండయ్య ,మనీష ,ఆఫీస్ సిబ్బంది లక్ష్మి నారాయణ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన ముస్లిం జేఏసీ సభ్యులు

**బంగారుపాల్యం సూర్య వాస్తవం:** బంగారుపాల్యం ప్రభుత్వ హాస్పిటల్లో గత మూడు రోజుల క్రితం, మొగిలి ఘాట్ లో ఏనుగు దాడిలో ఒక వృద్ధుడు మరణించిన విషయం అందరికీ తెలిసిందే. బుధవారం బంగారుపాల్యం పోలీస్ స్టేషన్ సి.ఐ లక్ష్మయ్య ఆదేశాల మేరకు ఏ ఎస్ ఐ రామ చంద్ర రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ ధనంజయ నాయుడు, బంగారు పాల్యం ముస్లిం జేఏసీ ప్రెసిడెంట్ షేక్ ఫిరోజ్ అహ్మద్ (అన్ను) వారి ఆధ్వర్యంలో తగ్గువారిపల్లి స్మశాన వాటికలో కర్ణాటకకు చెందిన గుర్తుతెలియని అనాధ వృద్ధుని శవానికి, తమ సమీప బంధువులు ఎవరు మూడు రోజులైనా రాకపోయేసరికి బంగారుపాళ్యం ముస్లిం జేఏసీ వారు సొంత బంధువులతో సమానంగా వారి పద్ధతిలో దహన సంస్కారాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ ముబారక్ ,ముస్లిం జేఏసీ కోశాధికారి షంషీర్, ముస్లిం జేఏసీ ఎగ్జిక్యూటివ్ సమీర్, ముస్లింజెఏసిసభ్యులందరూ పాల్గొని దహన సంస్కారాలు నిర్వహించారు.



# శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో మత్తుపదార్థాల వినియోగంపై వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం




**అన్నమయ్య సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నాడు మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ కొకైన్, హెరాయిన్, గుట్కా ,పొగాకు ,ఆల్కాహాల్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురికావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం, వంటి దుష్ప్రభావాలకు గురి అవుతారని వివరించారు . మత్తు పదార్థాలకు బానిసైన వారి కేంద్ర నాడీ మండల వ్యవస్థ అదుపుతప్పి అనా రోగ్యానికి గురై ఆర్థికంగా, మానసి కంగా శారీరకంగా ఇబ్బందులకు గురై క్యాన్సర్ వంటి ప్రాణా ంతక వ్యాధు లకు బలవుతా రని వివరించారు .కావున యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం వలన రోడ్డు ప్రమాదాలు, క్షణికావేశంలో తీసుకునే ప్రమాదకర నిర్ణయాలు వంటి వాటి వలన యువత భవిష్యత్ ప్రమాద కరంగా మారుతుందని వివరించారు. ఈ సంద ర్భంగా విద్యార్థుల చేత మత్తుపదార్థాల వినియో గానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు . మత్తు పదార్థాల వినియోగం వల్ల మత్తుతో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్ సేవించడం వలన నేరాలకు పాల్పడడం,స్నేహితులు,బాంధవ్యాలనుమరిచి కుంగిపోయిఆత్మహత్యలకు దారితీస్తుందని వివరించారు. మత్తుపదార్థాల వినియోగ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరియు వీటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలలోనికి తీసుకెళ్లివారిలోచైతన్యం తీసుకురా వాలనివిద్యార్థులకుసూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాధి పతులు, ఎన్ ఎస్-ఎస్అధికారికరుణాకర్అధ్యాపకులు పాల్గొన్నారు .

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నేతలు

## మాదిగ జాతి ఆయనకు రుణపడి ఉంటుందన్న ఎంఆర్పిఎస్ నేతలు



**కుప్పం సూర్యవాస్తవం :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తన రెండు రోజుల కుప్పం పర్యటంలో భాగంగాఎస్సీ వర్గీకరణ మీద కుప్పం పట్టణ నడిబొడ్డున బహిరంగ సభలో ప్రకటన చేయడం పట్ల ఎమ్మార్పీఎస్ నేతలు తమ హర్షం వక్తం చేశారు. మహజననేత మందకృష్ణ మాదిగ ఆదేశాలతో కుప్పం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మార్పీఎస్ తరఫున వారు కృతజ్ఞతలు తెలియజేశారు.మందకృష్ణ మాదిగ జండాలతో వందలాది మందితో దారి పొడవునా ఎమ్మార్పీఎస్ నేతలు సీఎంకు ఘన స్వాగతం పలికారు. వారి స్వాగతానికి పులకించిన చంద్రబాబు నాయుడు ఎమ్మార్పీఎస్ నాయకులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అంశం మీద కుప్పంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో ప్రకటన చేయడం పట్ల సోషల్ మీడియా టీవీల ద్వారా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ తెలుసుకున్నారు. వెంటనే స్థానిక కుప్పం నాయకులతో చర్చించి సుమారు వందలాది మందితో ముఖ్యమంత్రిని సన్మానించాలని ఆదేశిం చారు. దీంతో కుప్పం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నేతలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ మాదిగ, జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ, కుప్పం స్థానిక నాయకుడు దేవరాజు మాదిగ ఆధ్వర్యంలో వందలాదిమంది ఎమ్మార్పీఎస్ జెండాలు చేత పట్టుకుని కుప్పం ఆర్ అండ్ బి అతిధి గృహం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బంది సూచన మేరకు కేవలం ఎనిమిది మంది సభ్యుల బృందం ముఖ్యమంత్రిని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారితో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాట ప్రకారం ఎన్నికలకు ముందు చాలా కష్టపడ్డారని ఆ కష్టానికి తగిన గుర్తింపు తాను ఇస్తానని చెప్పారు. అనంతరం కుప్పం నుండి పిఈఎస్ మెడికల్ కాలేజీ ఆడిటోరి యంలో జరిగే సమావేశానికి బయలుదేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకురోడ్డువైపులవందలాదిమంది ఎమ్మార్పీ ఎస్ జెండాలు చేత పట్టుకుని జై మందకృష్ణ మాదిగ జై చంద్రబాబు నాయుడు అనే నినాదాలతో మారుమో గించారు వందలాది మందిని చూసిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సంతోషంతో పులకించి పోయారు. తన విక్టరీ సింబల్ ను చూపిస్తూ ఆనందాన్ని దారి పొడవునా పంచుకోవడం కోసం మెరుపు. అనంతరం ఆ సమితి నాయకులు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ఎస్సీ వర్గీకరణ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ అలా జరిగితే కేంద్రంలో నరేంద్ర మోడీ కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్ర బాబు నాయుడు కి జాతీయావత్తు రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్ మాదిగ, జాతీయ నాయకులుఎస్. నరేంద్రబాబు మాదిగ, సీనియర్ నాయకుడు కుప్పం దేవరాజ్ మాదిగ, కుప్పం ఇన్చార్జి రాజ్ కుమార్ మాదిగ, రామకుప్పం గోవింద్ మాదిగ, డికె పల్లి మురుగేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతి రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసుదేవరావు, ఎమ్మెస్పీ సీనియర్ నాయకుడు పుంగనూరు నరసింహులు, నగిరి శివ, సత్యవేడు సుధాకర్, పలమనేరు వెంకటాచలం, ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడురవి,ఎమ్మార్పీఎస్ఉమ్మడి జిల్లా నాయకులు, గోపాల్, అనిల్, సాయి, హరి, బంగారు పాలెం ఉమాపతి, కలికిరి గురు ప్రసాద్, సదుం ప్రభాకర్, కిరణ్, జయరాం, హరి, రవీంద్ర, పాపన్న, వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం



**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం) :** హిందూపురం పట్టణంలోని 30 వార్డ్ కు చెందిన షాజియా అనే మహిళ అనారోగ్యానికి గురై కర్నూల్ కిమ్స్ సవేరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న రిటైర్డ్ ఐ జి, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి నాయకుడు షేక్ మహమ్మద్ ఇక్బాల్, ఈ సందర్భంగా కుల మతాలకు అతీతంగా ఆపదలో ఎవరైనా ఉన్నారని తెలిస్తే తక్షణం వారికి అంతో ఇంతో ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం ఇవ్వడం షేక్ మహమ్మద్ ఇక్బాల్ లక్ష్యం, హిందూపురం ప్రాంతంలో గత 4 సంవత్సరాలు ఉన్న సమయంలో వ్యక్తిగతంగా, సామూహికంగా ఎన్నో సేవా కార్యక్రమాల నిర్వహించి ప్రజల అభిమానాలు చురగొన్న వ్యక్తిగా ముద్రపడ్డాడు, హిందూపురం పట్టణంలో ఆయనకు ఉన్న పరిచయాలతో సమస్య ఏదైనా తెలిస్తే ఆయన తక్షణం స్పందించే గుణం ఉందని పలువురు పేర్కొంటున్నారు, షాజియా అనే మహిళ అనారోగ్యానికి గురైందన్న విషయం తెలుసుకుని తన వంతు ఆర్థిక సహాయం అందించి వారికి మనోధైర్యం ఇచ్చారు, దీంతో షేక్ మహమ్మద్ ఇక్బాల్ కు షాజియా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు,

# ఫార్మసీ విద్యార్థులు మాదకద్రవ్యాల నివారణపై అవగాహన ర్యాలీ



**రాజంపేట టౌన్ సూర్యన్యూస్ :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా ఈరోజు రాజంపేట అన్నమాచార్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఎక్సైజ్ శాఖ ఎస్సై సంధ్య, సిఐలు రవీంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి, మద్దయ్య ఆచారి, ఎస్సైలు వెంకటేశ్వర్లు మోహన్‌కుమార్ గౌడ్, నందలూరు ఎస్సై మహమ్మద్ లతోపాటు ఫార్మసీ కళాశాలప్రిన్సిపల్డాక్టర్డిస్వర్ణలతపిజి కళాశాల ప్రిన్సిపాల్ సమతా నాయుడుతో పాటుఫార్మసీకళాశాలవిద్యార్థులుహాజరయ్యారు. ఈసందర్భంగా ఫార్మసీ విద్యార్థులు మాదక ద్రవ్యాలు హానికరం, మాదకద్రవ్యాల ఉచ్చులో పడితే జీవితం చిత్తుఅంటూనినాదాలుఇస్తూప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



**నార్పల సూర్యవాస్తవం:** గ్రామాలలోని ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని ఎంపీడీవో ఏసీ రాముడు తెలిపారు. బుధవారం మండలంలోని గూగూడు గ్రామంలోని మంచి నీటి ట్యాంకులు,ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలను మండల అధికారులు పరిశీలించారు. గ్రామంలో త్రాగునీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.నీటిని క్లోరినేషన్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు శుభ్రమైన ఆహారం అందిం చాలన్నారు. మహిళలకు చిన్నారులకు ప్రభుత్వం అందించే ఆహారపదార్థాలు సక్రమంగా అందించాలన్నారు.పాఠశాలను సందర్శించి ఆహారం తినేటప్పుడు శుబ్రంగా చేతులు కడుగుకోవలని విద్యార్థులకు సూచించారు.ఈకార్యక్రమంలో ఈఓఆర్డి శైలజ,సచివాలయంసిబ్బందిఆదినారాయణ,ప్రతాప్,మధు పాల్గొన్నారు.



# చెట్టు పై నుండి పడి యువకుడు మృతి



**రామకుప్పం సూర్య వాస్తవం:** ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ వినాయక పురం గ్రామంలో విషాద సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు మరియు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వినాయకపురం గ్రామానికి చెందిన చంద్ర(30) అనే యువకుడు మంగళ వారం సాయంత్రం తాను పెంచుకుంటున్న గొర్రెలకు మేత కోసం ఇంటికి సమీపంలో ఉన్న వేప చెట్టులో ఆకు కోసేందుకు చెట్టు ఎక్కాడని ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ జారి కింద పడ్డాడని వెంటనే స్పందించిన కుటుంబ సభ్యులు ఆటో ద్వారా కుప్పం పీఈఎస్ ఆసుపత్రి కి తరలిస్తుండగా మార్గమధ్యమైన శాంతిపురం సమీపంలో ప్రాణాలు కోల్పోయాడని ఇక చేసేది లేక మృత దేహాన్ని ఇంటివద్దకు తీసుకురావడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన సంఘటనపై రామకుప్పం పోలిసులకు మృతుని భార్య భువనేశ్వరి పిర్యాదు చేసిందని ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాళ్ళబుదుగూరు నూతన ఎస్సైగా ఐ నరేష్ బాధ్యత స్వీకరణ



**శాంతిపురం సూర్య వాస్తవం :** రాళ్ళబుదుగూరు నూతన ఎస్సైగా ఐ.నరేష్ బుదవారం బాధ్యతలు చేపట్టారు.ఆయన కడప జిల్లా ఏసీబీ నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పై దృష్టి సారిస్తానని,మహిళలపై అనుచిత ప్రవర్తన,అక్రమాలకు పాల్పడే వారిపై ప్రజల యొక్క శాంతిభద్రతలకు స్వేచ్ఛకు విఘాతం కలిగించే వారిపై ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. సమాజంలో శాంతిభద్రతలకే ప్రాధాన్యతను ఇస్తూ, ఆకతాయిల ఆగడాలను అరికట్టడానికి ప్రజల సహాయ సహకారాలు అవసరమన్నారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఆయన ఘాటుగా హెచ్చరించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. సమాజంలో ఘర్షణలు లేకుండా ప్రజలు శాంతి యుతంగా జీవించాలని ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.



రైల్వే కోడూరు/చిట్వేలి (సూర్య వాస్తవం) : నియోజకవర్గం చిట్వేలు మండలం ఎం రాచపల్లి కి వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జిని బుధవారం రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు.అదే విధంగా శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది కలిగించే అన్ని లో లెవల్ బ్రిడ్జిలపై నివేదిక పంపి వాటికి శాశ్వత పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఘన స్వాగతం చెప్పిన నగరి తెలుగుదేశం శ్రేణులు



**కుప్పం సూర్యవాస్తవం :** రెండు రోజుల కుప్పం పర్యటనకు వచ్చిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నగరి తెదేపా శ్రేణులు బుధవారం నాడు కుప్పంలో ఘన స్వాగతం చెప్పారు.నగరి తెదేపా సీనియర్ నాయకులు రామా నుజం చలపతి, మాజీ కౌన్సిలర్ లత ఆధ్వర్యంలో సుమారు మూడు బస్సుల తెదేపాకార్యకర్తలతో సిఎం ను కలిశారు. ఈసందర్భంగాచలపతివేసినబంగారువన్నెపూలమాలను,కిరీటాన్ని నవ్వుతూ తీసుకున్నచంద్రబాబు నగరిలో ఒకటి మూడవ వార్డులలో తెదేపా మెజారిటీ ఓట్లువచ్చాయన్నఅంశంపై చలపతిని, లతను ప్రత్యేకంగా అభినందించారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రం అందించిన మీ సేవా సంఘం నాయకులు





**శాంతిపురం సూర్యవాస్తవం :** కుప్పంలో రెండు రోజుల పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర మీసేవ అసోసియేషన్ సంఘం తరపున పలువురు నాయకులు వివిధ జిల్లాల నుండి వచ్చిన మీసేవ ఆపరేటర్లు బుధవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నారా చంద్రబాబు నాయుడుకు ఘన స్వాగతం పలికారు.మీసేవ అసోసియేషన్ తరపున సిఎంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయడంతో నవ్యాంధ్ర నిర్మాణం తిరిగి గాడిన పడిందని తెలిపారు. సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని,1999 వ సంవత్సరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో "తెలుగుదేశం ప్రభుత్వం ట్విన్స్ ప్రాజెక్టుకు శ్రీకారం " చుట్టిందన్నారు . ఈ ట్విన్స్ ప్రాజెక్టు ద్వారా హైదరాబాదు మరియు సికింద్రా బాదు లోని ప్రజలకు దేశంలోనే మొట్ట మొదటిసారిగా ప్రభుత్వసేవలను ఆన్లైన్ ద్వారా అందించడం జరుగిందని తెలిపారు. ట్విన్స్ విజయవంతం కావడంతో అప్పటి మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని మునిసిపాలిటీలలో ట్విన్స్ ప్రాజెక్టు తరహాలో కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టి వాటికి ఇ-సేవ కేంద్రాలుగా చంద్ర బాబు నామకరణం చేశారని తెలిపారు. అప్పటినుండి దినదిన ప్రవర్ధమా నం చెందుతూ " మీ-సేవ" గా 2019 వ సంవత్సరం వరకు సుమారుగా 36 డిపార్టుమెంటులకు సంబందించిన 342 సేవలను సుమారు 5000o పైచిలుకు కేంద్రాల ద్వారా అందించామని చెప్పారు.రాష్ట్రంలో సుమారు 11 వేల మంది మీ సేవా అపరేటర్లు ప్రజలకు సేవలు అందిస్తున్నామని, అలాగే మీ-సేవ కేంద్రములో సుమారు 20,000 మంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతోంద న్నారు.ఈ మీ-సేవ ద్వారా ప్రతి రోజు ప్రజలకు రాష్ట్రంలో సుమారు ఒక లక్ష మందికి, నెలకు 25 లక్షల మందికి ఒక సంవత్సరానికి సుమారు 3 కోట్ల ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని సగర్వంగా తెలుపుతున్నామన్నారు.. అలాగే సంవత్సరమునకు సుమారు 200 కోట్ల రూపాయలు మీ-సేవ కేంద్రా ద్వారా ప్రభుత్వానికి ఆదాయము లభిస్తున్నది.మునుపటి ప్రభుత్వం ఇప్పటికే కొన్ని వందల కోట్ల రూపాయలు కంప్యూటర్ మరియు ఇతర సామగ్రి కోసం ఖర్చు పెట్టి సుమారుగా 540 పైచిలుకు సేవలపై పూర్తి అవగాహన ఉన్న మా సేవలను వినియోగించు కోకుండా గ్రామ సచివాలయ మరియు గ్రామ వాలంటీరు వ్యవస్థను ప్రారంభించారు.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా మీ-సేవ కేంద్రాలను నిర్వహిస్తున్న మా ఆపరేటర్ల గొంతు కోశారని వాపోయారు. 20 సంవత్సరాలుగా ప్రజల సేవే శ్రేయస్సుగా ఈ కేంద్రాలపై మాత్రమే ఆధారపడి నడుస్తున్న 30,000 వేల మంది కుటుంబాలకు నారా లోకేష్ గతంలో నిర్వహించిన యువగళం పాద యాత్రలో మీ సేవ సమస్యలపై స్పందించి మాకు తగు న్యాయం చేస్తూ మీసేవ లకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మీ-సేవ కేంద్రాల సమస్యలను పరిష్కరించి, వాటి అభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటారని కోరుకుంటున్నామని. ప్రస్తుతం గ్రామ వార్డు శాఖలో ఉన్న మీ-సేవ ప్రాజెక్టును మునుపటి లా ఐ టి శాఖకు మార్చవలసినదిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు జిల్లా మీసేవ సంఘం నేతలు మరియు మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు నో చెబుదాం... బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం..



**హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం) :** యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు నో చెప్పి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ సూచించారు. నేడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, హిందూపురం పట్టణంలో చిన్న మార్కెట్ నుండి భారీ ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఐపీఎస్ విచ్చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిన్న మార్కెట్ నుండి అన్ని కళాశాల పాఠశాల విద్యార్థుల చేత పోలీ సులు అధికారులు ఏర్పాటు చేసిన ర్యాలీని జండా ఊపి ఎస్పీ ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్లో ఏర్పాటు చేసిన బహి రంగ సభలో యువతి యువకులను ఉద్దేశించి ఎస్పీ ప్రసంగించారు. నేడు సమాజంలో యువతి యువకులు మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేగాక చిన్నచిన్న పరిశ్రమంలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాబి,న్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నా యన్నారు. పిల్లలను చూస్తుంటే ఎంతో సంతో షంగాఉందని,, అలాంటి మీరు మత్తు పదార్థాలకు బానిసలై భావితరాలను కోల్పోతున్నారన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కళలను బుగ్గిపాలు చేస్తున్నారని,డ్రగ్స్ వాడడం వల్ల, మైండ్ తో పాటు, ఆలోచించే శక్తిని కోల్పో తున్న డమే , సామాజిక ,మానసిక, శారీరక, అనా రోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతు సంఘం నుండి దూరమవుతున్నారన్నారు. నేడు సంఘంలో పలువురు డ్రగ్స్ కు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాలపడుతు, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఎస్పీ తెలియజేశారు.దేశంలో ఎక్కడైనా రాష్ట్రాల అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా యువతపై ప్రధానమని, అందుకోసం ఎవరు డ్రగ్స్ జోలికి వెళ్లకూడదన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన విద్యార్థులపై ఎలాంటి కేసులు పెట్టమని కేవలం కౌన్సిలింగ్ మాత్రమే ఇస్తామని, కేవలం వీటిని విక్రయించే వారిపైనే ఉక్కు పాదం మోపి కఠిన చర్యలు తీసుకోవడమే కాక కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరిం చారు.

### మాదక ద్రవ్యాల వల్ల భవిష్యత్తు అందాకారం...

రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు హెూం మంత్రి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలన్న సం కల్పంతో ఉన్నారని మనమందరం రూపుమాపే విధంగా ముందుకెళ్లాలన్నారు.ప్రతి విద్యార్థి విద్యార్థులు తమ పాఠశాల సమీప ప్రాంతాలలోకానీచుట్టుపక్కలప్రాంతాలలోకానీఎవరైనాగంజాయి విక్రయిస్తున్నా రన్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా కూడా ఉంచుతామన్నారు. జిల్లాలో పోలీసు యంత్రాంగం గంజాయి స్థావరాల పై పోలీసులు దాడులు నిర్వహిస్తు , రూపు మాపేందుకు కఠిన చర్యలు చేపడుతు న్నామని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుం టామన్నారు. ప్రతి కేసులో విచారణ జరిపి ఎవరు వీటికి కారకులు అయ్యారు, అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పమ న్నారు. సమాజాన్ని కాపాడాల్సిన యువతి యువకులు ఈ డ్రగ్స్ అలవాటును విడి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నా ఎస్పీ సూచించారు. పాణాంతకమైన మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు నో చెప్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లిదండ్రుల కన్న కలలను నిజం చేస్తూ ఉన్నతంగా ఎదగాల న్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో , ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ ఏ ఎస్ పి నాగ భూషణం, సేబ్ ఏ ఈ ఎస్ , సుబ్రహ్మణ్యం, పెనుగొండ డిఎస్పి బాజీ జాన్ సైదా, సిఐలు శ్రీనివాసులు ,రియాజ్ అహ్మద్, శ్రీనివాసులు, ఎస్ఐలు, పట్టణవాసులు విద్యా ర్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య వాస్తవం
గురువారం 27 జూన్ 2024

# నూతన బస్సు సర్వీసుల ప్రారంభం





**కుప్పం సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి కుప్పం డిపోకు చెందిన 5 నూతన బస్సులను బుధవారం పూజ చేసి ప్రారంభించారు. నూతన బస్సులను ప్రారంభించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ కుప్పం డిపోను అత్యాధునికంగా నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. కుప్పం నుంచి బయట డిపోలకు వెళ్ళి పోయిన బస్సులు తిరిగి రప్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడి గిడుగు వెంకటేశ్వర్లు, రీజనల్ మేనేజర్ జితేంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ సీఎంఈనాగేశ్వర్ రావు. డిపో మేనేజర్ పెంచలయ్య , యూనియన్ నాయకులు ఏ. వేలు, బలరాం మూర్తి, మునెప్ప,కరుణాకర్, జయపాల్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## బండారు శ్రావణిని మర్యాదపూర్వకంగా కలిసిన పోలీస్ ఆఫీసర్ సంఘం సభ్యులు పెద్దయ్య



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** సింగనమల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బండారు శ్రావణి ని అనంతపురం జిల్లా14 బెటాలియన్ అధ్యక్షులు , ఏపీ రాష్ట్ర పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సంఘం సభ్యుడు పెదయ్య బుధవారం నాడు అమే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పెద్దయ్య పుష్పగుచ్ఛన్ని ఇచ్చి శు భాకాంక్షలుతెలియజేశారు. అనంతరంవారుపలువిషయాలపై చర్చించారు.